నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
మంగళవారం 29 జులై 2025 పేజీలు 8





# బర్లీ రైతుల కోసమే కొనుగోలు కేంద్రాలు

## గుళ్ళపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: బర్లీ రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ముందుకొచ్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా నిలిచిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం గుళ్ళపల్లి గ్రామంలో నూతన బర్లీ కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ఏలూరి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను కంపెనీలు నమ్మించి నిలువునా మోసం చేశాయన్నారు. కంపెనీలు కొనక ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. సమస్య తీవ్రతను గ్రహించిన కూటమి ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని పొగాకు బోర్డు పరిధిలో లేని నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుందని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఇంకొల్లు మండలానికి సంబంధించిన రైతుల పొగాకు పంటను అమ్ముకునేందుకు వీలుగా గుళ్ళపల్లిలో





నూతన కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు పొగాకు విక్రయాలలో తేమ శాతం 20% లోపు ఉండే విధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏమ్మెల్యే ఏలూరి తెలిపారు. మార్క్‌ఫెడ్ ఎండి కరుణశ్రీ మాట్లాడుతూ గుళ్ళపల్లిలో 15వ పొగాకు కొనుగోలు కేంద్రం ఈరోజు ప్రారంభించడం జరిగింది. 25 మంది రైతులవి, 500 చెక్కులను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. మొదట గా 20 క్వింటాళ్ల పొగాకు ఉన్న చిన్న, సన్నకారు రైతుల దగ్గర నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఇలా ప్రతి రైతు దగ్గర నుంచి 20 క్వింటాళ్ల చొప్పున కొనుగోలు చేసిన తర్వాత,

మిగతా 6లో

## పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా

**29 మందికి రూ.18,62,000లు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు**

**లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల**

8 లో...



## ప్రభుత్వ భూమిపై రాత్రి డోజర్ దాడులు

పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండలంలోని తూర్పుకోడిగుడ్లపాడు ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమ కబ్జా యత్నం సంచలనం రేకెత్తిస్తోంది. సర్వే నెంబర్ 110లో ఉన్న మొత్తం 160 ఎకరాల ప్రభుత్వ భూమిలో 10 ఎకరాల స్థలాన్ని రాత్రివేళ ముళ్ల చెట్లు తొలగించి, బుల్డోజర్లతో చదును చేస్తున్నారు. ఈ

- అధికార మౌనంతో కబ్జాకు కవరప్
- సర్వే నెంబరు 110లో చదును కోసం బుల్డోజర్ వినియోగం
- తహసీల్దార్ పరిశీలనలో ప్రభుత్వ భూమిగా నిర్ధారణ
- రాత్రి వేళల్లోనే పనులు చేస్తున్నారని గ్రామస్థుల నిరసన
- 'వార్త రాస్తే తేడా తీస్తాం' విలేకరిపై ఆక్రమణదారుల బెదిరింపు

తతంగాన్ని గమనించిన గ్రామస్థులు వెంటనే స్పందించి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆశ్రయించారు. తహ సీల్దార్ వాసుదేవరావు రంగంలోకి దిగిన అనంతరం ఘటనా స్థలాన్ని పరిశీలించగా అది పూర్తిగా ప్రభుత్వ

మిగతా 6లో





## గురుకులాలకు కొత్తరూపు

- నాడు జగన్‌రెడ్డి నిలువెత్తు నిర్లక్ష్యంతో అధోగతి
- పేద విద్యార్థుల విద్య, వైద్యం, వసతికి కూటమి పెద్దపీట
- రూ.143 కోట్లతో మరమ్మతులు, 80 శాతం పూర్తి
- కార్పొరేట్‌కు ధీటుగా పాఠశాలలు
- గురుకులాల్లో నాణ్యమైన విద్య
- బ్లూ మీడియా అవాస్తవాలను ప్రజలు నమ్మరు
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ప్రభు త్వ బడుగులు, గురుకులాలకు మోక్షం లభించింది. జగన్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ప్రభుత్వ విద్యాలయాలు నేడు విద్యార్థులను ప్రగతి వైపు పరుగులు పట్టించేలా తీర్చిదిద్దారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.143 కోట్లతో హాస్టళ్లలకు మరమ్మతులు చేపట్టారు. 80 శాతం



పనులు కూడా పూర్తి చేశారు. వైసీపీ హయాంలో హాస్టళ్లకు కనీసం మెయింటెనెన్స్ నిధులు కూడా ఇవ్వని పరిస్థితిని చూశాం. హాస్టల్ విద్యార్థులకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్నారు. నాడు ఆ పరిస్థితి లేదు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల విద్యార్థులకు 11 రకాల వస్తువులతో కాస్మొటిక్ కిట్స్ అందజేస్తున్నారు. జిల్లాకొక ప్రత్యేక వైద్యాధికారిని నియమించి నిత్యం

మిగతా 6లో



## దత్తత కుటుంబాల్లో 'కలెక్టర్' వెలుగులు


**ముగ్గురు యువకులకు లెర్నింగ్ లైసెన్సులు అందజేత**

**జీవనోపాధికి చేయూత, ఒక్కొక్కరికి రూ.65 వేల కలెక్టర్ ఆర్థిక సాయం**

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లా కలెక్టర్ దత్తతకు తీసుకున్న చెరుకుపల్లి మండలం తూర్పుపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు కోనేటి నరసింహారావు, కోనేటి చింతయ్య, ఉప్పు లక్ష్మయ్య లకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జె.వెంకట మురళిని కలిశారు. పి4 పథకం కింద ఈ యువకుల భవిష్యత్‌కు బాసటగా నిలిచిన కలెక్టర్ స్వయంగా లెర్నర్ లైసెన్సులు అందజేశారు. లైసెన్సులతో పాటు జీవనోపాధి కోసం ఆటోలు కొనుగోలు చేయడాన్ని ప్రోత్సహిస్తూ ఒక్కొక్కరికి రూ.65 వేలు ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. మిగిలిన మొత్తానికి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరయ్యేలా సంబంధిత శాఖలతో చర్చించి మద్దతు పొందారు. ప్రభుత్వ పాలనలో మానవీయతను ప్రదర్శించిన కలెక్టర్ మురళికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల




## యువకుల భవిష్యత్తుకు బాసటగా నిలచిన కలెక్టర్

సూర్యప్రతినిధి బాపట్ల: జిల్లా కలెక్టర్ దత్తతకు తీసుకున్న చెరుకుపల్లి మండలం తూర్పుపాలెం గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు కోనేటి నంసింహారావు, కోనేటి చింతయ్య, ఉప్పు లక్ష్మయ్య లకు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ జె. వెంకట మురళిని కలిశారు. పీ4 కార్యక్రమం కింద ఈ యువకుల భవిష్యత్‌కు బాసటగా నిలిచారు. స్వయంగా లెర్నర్ లైసెన్సులు అందజేశారు. లైసెన్సులతో పాటు జీవనోపాధి కోసం ఆటోలు కొనుగోలు చేయడాన్ని ప్రోత్సహిస్తూ ఒక్కొక్కరికి రూ.65 వేల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. మిగిలిన మొత్తానికి బ్యాంకుల ద్వారా రుణాలు మంజూ రయ్యేలా సంబంధిత శాఖలతో చర్చించి మద్దతు పొందారు. ప్రభుత్వ పాలన లో మానవీయతను ప్రదర్శించిన కలెక్టర్ మురళికి పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

## రోటరీ ఆధ్వర్యంలో 215వ నేత్రదానం






అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ సింగరకొండ ఆధ్వర్యంలో 215 వ నేత్రదానం అద్దంకి పట్టణంలో సోమవారం జరిగింది. ప్రముఖ కూరగాయల వ్యాపారి మారం మల్లయ్య( 80) సోమవారం మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను రోటరీ బ్లడ్ బ్యాంకు చైర్మన్ చుండూరి మురళీ సుధాకరరావు ప్రోత్సహించి వారి కుటుంబ సభ్యులను, నేత్ర దానానికి అంగీకరింపజేశారు. ఆ మేరకు పెదకాకాని శంకర నేత్రాలయం వారికి తెలియ చేయగా, డాక్టర్ శ్రద్ధా బృందం వచ్చి మృతుని కార్నియాలు సేకరించి శంకర నేత్రలయానికి తరలించారు. ఈ కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి అలహరి హరిప్రసాద్, పూర్వ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, చిన్ని మురళీ కృష్ణ, షేక్ మహమ్మద్ రఫీ, అంజాద్ భాషా పాల్గొన్నారు. సోమవారం జరిగిన కార్యక్రమంతో మురళీ సుధాకరరావు ప్రోత్సహించిన 215 వ నేత్ర దానం అయింది. మురళీ సుధాకరరావుని, మృతుని కుటంబ సభ్యులను రోటరీ కార్యదర్శి అలహరి హరిబాబు అభినందించారు. మల్లయ్య మరణానంతరం కూడా ఇద్దరికి చూపు కల్పించారాని పలువురు పేర్కొన్నారు.

## ప్రజావాణిలో అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి




వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: ప్రజావాణిలో వచ్చిన గ్రీవెన్స్ అర్జీలను పరిష్కారం చేయాలని గ్రామ రెవెన్యూ అధికారులకు సూచించారు. సోమవారం తహసిల్దారు కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ అధికారులతో ప్రజావాణి లో వచ్చిన అర్జీలపై చర్చించారు. ఈ సందర్భంగా అర్జీల పరిష్కారం పై వారికి పలు సూచనలు అందజేశారు,సమావేశంలో డిటి రవీంద్ర,రెవెన్యూ అధికారులున్నారు.

## న్యాయ సేవలపై ఆరా



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి సబ్ జైల్లోనే ఖైదీలకు అందుతున్న న్యాయ సేవలు గురించి డిస్ట్రిక్ట్ సెల్ అథారిటీ చైర్మన్ ఇర్ఫాన్ అడిగి తెలుసుకున్నారు. దర్శి సబ్ జైల్‌లో జిల్లా లీగల్ సెల్ చైర్మన్ ఇర్ఫాన్ షరీఫ్, లీగల్ ఎయిడ్ కౌన్సిల్, పరిటాల సురేష్, సబ్ జైల్‌లోని ఖైదీలకు అందుతున్న న్యాయ సేవలను అడిగి తెలుసుకున్నారు. పేదలకు అందుతున్న న్యాయ సహాయం, భోజనం గురించి ఆరా తీశారు. ఖైదీలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తెలియ చేయాలని, వంట రూమ్, సరకులను అన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరింటెండెంట్ రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల



జిల్లాలో ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు ఏమాత్రం అలసత్వం చూపినా సహించబోమని, నిర్లక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హెచ్చ రించారు. సోమవారం బాపట్ల కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేది క కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు నేరుగా స్వికరించారు. అధికా రులు తీసుకోవలసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిపత్రాన్ని తక్షణమే పరిష్కరించేలా పూర్తి బాధ్యతతో వ్యవహరించా ల న్నారు. ఈ సందర్భంగా మొత్తం 200 వినతులు అందగా, పలు సమస్యలకు తన సమక్షంలోనే పరిష్కార సూచనలు ఇచ్చారు మిగిలిన వినతులను సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్క రించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ స్థాయిలో పరిష్కారానికి సంబంధించిన విషయాలను రాష్ట్రానికి నివేదించను న్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కా రంపై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన సమీక్షలో బాపట్ల జిల్లా 19వ స్థానంలో నిలవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ఇది జిల్లా అధికారుల పనితీరుకు ప్రతిబింబమని వ్యాఖ్యాని ంచారు. ఇకపై ప్రజలతో మర్యాదగా వ్యవహరి ంచి, వారి సమస్యలను ఓపికగా విని, పరిష్కారా నికి తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాబోయే సమీక్షలో జిల్లా స్థానం మెరుగుపడక పోతే, నిర్లక్ష్యంగా వ్యవహరిం చిన ఏ ఒక్క అధికారిని కూడా ఉపేక్షించబోమని, తగిన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కార్య క్రమంలో ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, ఆర్డిఓ గ్లోరియ, డిఆర్డిఏ పిడి శ్రీనివాస్, అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు.

## అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి

సూర్య ప్రతినిధి బాపట్ల



అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు,ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 60 మంది అర్జీలను అందజేశారన్నారు. బాపట్ల డిఎస్పి గోగినేని రామాంజనేయులు, చీరాల డిఎస్పి మోయిన్, రేపల్లె డిఎస్పి శ్రీనివాసరావు, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## రూల్ ఆఫ్ రిజర్వేషన్లకు కూటమి ప్రభుత్వం తూట్లు



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్ : ఇటీవల నిర్వహించిన ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ(ఈఏపీ) సంబంధి ంచిన వెబ్ కౌన్సిలింగ్ లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ నాయకులు యార్లగడ్డ గోపి విమర్శించారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఓబీసీ,ఎస్సీ, ఎస్టీ మరియు మహిళలకు కేటాయించాల్సిన సీట్లను వారికి కేటాయించకుండా కూటమి ప్రభుత్వం తూట్లు పొడిచిందని,దీని వల్ల మెరిట్ సాదించిన ఓబీసీ,ఎస్సీ,ఎస్టీ మరియు మహిళా విద్యార్థులు వారికి నచ్చిన కోర్సులకు సంబంధించిన సీట్లు పొందలేకపోయారన్నారు. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రిజర్వేషన్లను కాపాడటంలో అయ్య కమిషన్లు పూర్తిగా విఫలం అయ్యాయని,సీట్ల కేటాయింపు విషయాన్ని రహస్యం ఉంచడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అడ్డదారిలో రిజర్వేషన్లకు తూట్లు పొడవటానికి ప్రయత్నం చేస్తోందని, ఇది చాలా దుర్మార్గమని దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థులకు జరిగిన అన్యాయని సవరించాలని "రూల్ ఆఫ్ రిజర్వేషన్"ప్రకారం బడుగు బలహీన వర్గాలకు కేటాయించిన రిజర్వే షన్లను అమలు చేయాలని లేని పక్షంలో కాం గ్రెస్ పార్టీ ఓబీసీ,ఎస్సీ,ఎస్టీ మరియు మహిళా రిజర్వేషన్ల అమలు కోసం పోరాడుతుందని తెలిజేశారు.

## స్నేహితుడి ప్రథమ వర్ధంతి నిర్వహించిన అంజిబాబు





బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రాణ స్నేహితుడిని స్మరించుకుంటూ ప్రథమ వర్ధంతికి పేదలకు సోమవారం మూడు పూట్ల అన్నా క్యాంటీన్ ద్వారా అన్నదానం చేశారు బాపట్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గంటా అంజిబాబు. బాపట్ల ఖ్యాతిని జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన మాజీ జాతీయ క్రీడాకారుడు శ్యామ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా బాపట్ల క్రీడాకారుల తరఫున ప్రాణ మిత్రుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ క్రీడాకారుడు, గంటా అంజిబాబు నేతృత్వంలో పలు సేవా కార్యక్ర మాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు వురు క్రీడాకారులకు చేయూతనిస్తూ ఆర్థిక సాయం అందజేశారు. అలాగే శ్యామ్ పేరిట బాపట్ల అన్న క్యాంటీన్ నందు మూడు పూట్ల అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రాణ స్నేహితుడు శ్యామ్ గురించి గంట అంజిబాబు మాట్లాడుతూ బాపట్ల ఖ్యాతిని జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చి క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచిన మాజీ జాతీయ క్రీడాకారుడు శ్యామ్ లేని లోటును పూర్చలేము అన్నారు. గంటా రాము లు, కాంగ్రెస్ నాయకులు ధోనిపూడి దేవ రాజ్, డీలర్ ఆంజనేయులు, గిడ్డి శ్రీనివాసరావు, బక్క రోశయ్య, ఎస్.కె బాజీ, గంటా చిన్న, పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ పేద వర్గాలకు వరం

చుండూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చుండూరు మండలం పెనుగుదురుపాడు గ్రామానికి చెందిన ముగ్గురు,చినగాదెలవర్రు గ్రామానికి చెందిన మిండాల సీతారామయ్య అనారోగ్యంతో ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స చేఇంచు కున్నారు. చికిత్స కోసం అయిన బిల్లులను వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు వారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్‌ఎఫ్ కార్యాలయానికి పంపించారు. తదుపరి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కు ల రూపంలో యలవర్తి రవికిషోర్ కు రూ 32,500 లు, అడపా శ్రీనివాసరావు కు రూ 22,000 లు, పాలపర్తి సుజాత కు రూ 20,000 లు, మిండాల సీతారామయ్య కు రూ 27,341 లు మొత్తం రూ 1,01, 841లు మంజూరు చేసి ఉన్నారు. మంజూరయిన మొత్తాన్ని వారికి,వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపం లో అందచేసిన మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు ఆనంద బాబు సోమవారం అందించారు.

## విగ్రహావిష్కరణకు అందరూ ఆహ్వానితులే: డాక్టర్ సాయిబాబు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల ఆణిముత్యం కీ.శే. మాధవపెద్ది కాళిదాసు విగ్రహావిష్కరణ ఈనెల 31న బాపట్ల ఏరియా వైద్యశాల వద్ద గల సాయిబాబా గుడి ప్రాంగణంలో జరుగునని బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖులు, కాళిదాసు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బాపట్ల పట్టణ ప్రముఖులలో మాధవపెద్ది కాళిదాసు అగ్రగణ్యులు. ఆయన తొలి తరం న్యాయవాది. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు. స్వాతంత్ర్య సమరంలో ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్య మంత్రి టంగుటూరి ప్రకాశంకు కుడి భుజంగా ఉండి, వారికి ఎనలేని ఆర్థిక, హార్దిక సహాయం అందించారు. న్యాయవాద వృత్తిలో వీరు సంపాదించినంతగా, గుంటూరు జిల్లాలో ఎవ్వరూ సంపాదించలేదు. ఆ రోజుల్లో అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ జాతీయ స్థాయిలో పేరొందిన హై కోర్టు న్యాయవాదిగ వున్నారు. ఆయన మాదిరిగ రాణించి, కాళిదాసు బాపట్ల అల్లాడిగా పేరొందారు. ఆయన తన సంపదనంతా స్వతంత్ర పోరాటానికి, దాన ధర్మాలకి, ధార్మిక కార్యాలకి, విద్యా కార్యక్రమాలకి, వెచ్చించారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 1936 లో బాపట్ల వచ్చినప్పుడు వీరి ఇంటనే బస చేశారు. దక్షిణ భారత దేశంలో మెదటి శిరిడీ సాయి పూజ వీరి భవంతిలోనే 1943లో జరిగింది. 1945 లో బాపట్ల వ్యవసాయ కళాశాల ప్రారంభ ఆహ్వాన కమిటీ సభ్యుడిగ చురుకైన పాత్ర పోషించారు. వారి భవంతి ఉన్న వీధికి కాళిదాసు వీధి గా పురపాలక సంఘం వారు నామకరణం చేశారని తెలిపారు.

# సెయింట్ ఆన్స్‌లో వర్క్‌షాపు ప్రారంభం




వేటపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సెయింట్ ఆన్స్‌కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో బి.టెక్ విద్యార్థులకు డ్రోన్ డెవలప్‌మెంట్ యూజింగ్ ఎఐపై వర్క్‌షాపును సోమవారం ప్రారంభించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణా రావు, కరస్పాండెంట్ ఎస్.లక్ష్మణరావు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఆర్టిన్ స్మార్ట్, ఇ.పి.ఐ.టి రీసెర్చ్ ల్యాబ్స్, హైదరాబాద్ వారి సంయుక్త సహకారముతో సెయింట్ ఆన్స్‌కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజిలో బి.టెక్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఇ.సి.ఇ) విభాగ విద్యార్థులకు ఆరు రోజుల వర్క్‌ను సోమవారం నుండి శనివారం వరకు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.జగదీష్ బాబు తెలియజేశారు. ఈ వర్క్ షాపు నందు విద్యార్థులకు ఆర్టి ఫీషియల్ ఇంటలిజెన్స్ ద్వారా డ్రోన్ డెవలప్‌మెంట్‌పై అవగాహన కల్పించి వాటి తయారి, వాటి వినియోగముపై శిక్షణ ఇవ్వనున్నారని ఇ.సి.ఇ విభాగాధిపతి డా.డి.రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ ఇంటరాక్టివ్ వర్క్ షాపునకు ఆర్టిన్ స్మార్ట్, ఇ.పి.ఐ.టి రీసెర్చ్ ల్యాబ్స్ నుండి వి.వరుణ్ (సి.ఇ.ఒ), ఎల్.సూర్యప్రకాష్ (కో డైరెక్టర్), కె.ప్రశాంత్, వి.చరణ్, ఎన్.కె.రఫి, డి.విలియమ్స్‌లు పాల్గొంటునట్లు ఆయన తెలిపారు. ఈ ఇంటరాక్టివ్ వర్క్ షాపునకు డా. పి.శ్రీనివాస రావు, డా.జి.శ్రీనివాస రావులు, కో ఆర్డినేటర్‌లు, జి. కోటేశ్వర రావు, ఎన్.శ్యామల, టి.శివలీల, జాన్ వర కుమార్‌లు, కో ఆర్డినేటర్లుగా వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమములో ఇ.సి.ఇ విభాగ అధ్యాపకులు, మూడవ సం. చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీని పరిరక్షించుకునేందుకు ఉద్యమిద్దాం

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకునేందుకు గ్రామీణపేదలంతా ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపునిచ్చారు. పట్టణంలోని పంగులూరి కృష్ణయ్య భవన్‌లో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం మండలం మహాసభ జరిగింది. సభకు ఎస్.ఆదినారాయణ, తన్నీరు సుజాత అధ్యక్ష వర్గంగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం సామాజిక బాధ్యతలను విస్మరించిందని ఫలితంగా ప్రజల మీద విపరీతమైన భారాలు పడుతున్నాయన్నారు ఈ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టబోయే కార్యక్రమాలను ఆగస్టు 12, 13 తేదీలలో కనిగిరిలో జరిగే జిల్లా మహాసభలలో ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నగదు బదిలీ పేరుతో ప్రజా పంపిణీ వ్యవస్థను బలహీనం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని అన్నారు. మద్యాన్నీ నియంత్రించకపోగా విచ్చలవిడి అమ్మకాలకు అవకాశాలు కల్పిస్తుందని అన్నారు. పూర్వ బెల్ట్ షాపులు విస్తరించాయని తత్వారా కుటుంబాలు గుల్ల అవుతున్నాయని అన్నారు. సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మాట్లాడుతూ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సైన్యాన్ని పెంచుతుందని అన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ నాయకులు తొట్టెంపూడి రామారావు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కంకణాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. సభకు ముందుగా వ్యవసాయ కార్మిక సంఘం పతాకాన్ని వేమా కొండయ్య ఆవిష్కరించారు. కార్యక్రమంలో గంగుల చెన్నకేశవులు, రావూరి వెంకట్రావు, కుంచాల చలపతిరావు, బొంతా భాస్కరరావు, జె.ఎల్లమంద దమ్మాల వెంకటరావు, నాగమణి, ఎం.అంజయ్య పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక నూతన కమిటీ ఎన్నిక



మార్కాపురం, మేజర్‌న్యూస్: సైన్స్‌ను ప్రజలకు చేరువ చేసేందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందని జన విజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి.శరత్ అన్నారు. ఆదివారం సాయంత్రం మార్కాపురంలోని యుటిఎఫ్ కార్యాలయంలో మార్కాపురం, తర్లపాడు, పెద్దారవీడు మండలాల మహాసభలు జరిగాయి. మార్కాపురం డివిజన్ గౌరవాధ్యక్షులుగా ఎల్.వి.రెడ్డి, డివిజన్ సమతా కన్వీనర్‌గా ఆర్‌ఎం ఝాన్సీపాల్, మార్కాపురం టౌన్ గౌరవాధ్యక్షులుగా లఘుమారపు మురళీకృష్ణ, అధ్యక్షులుగా ఓబీనబోయిన రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా గుండాల ముక్తేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా మర్రిపూడి శ్రీనివాసులు, సహాయకార్యదర్శిగా కే.మల్లికార్జున, మార్కాపురం పట్టణ సమతా కన్వీనర్‌గా పి.రాజమ్మ, యూత్ కన్వీనర్‌గా వై.శివ, చెకుముకి సంబరాల కన్వీనర్‌గా ఏనుగుల రవికుమార్, ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది. తర్లుపాడు అధ్యక్షులుగా ఆర్.విప్లవకుమార్, ప్రధానకారదర్శి పి.కోటి మోహన్, పెద్దారవీడు మండల కన్వీనర్‌గా కే.గౌతమ్ బాబులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఆరోగ్య కన్వీనర్ డాక్టర్ బి.శరత్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఒద్దుల వీరారెడ్డి, సిఐటియు నాయకులు డీకేఎం రఫీ, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఉదయగిరి వెంకట్రావు, ఎస్ఎండి రఫీ పాల్గొన్నారు.

# గర్భిణీలకు సామూహిక శ్రీమంతం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెంలో రోటరీ క్లబ్ నందు గర్భిణీలకు సామూహిక సీమంతం కార్యక్రమం, బాలింతలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఓ సిపిఓ టీ.ఝాన్సీ, అంగన్వాడీ సూపర్వైజర్ పుష్పవల్లి ఆధ్వర్యంలో12 మంది గర్భిణీలకు సీమంతం, పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఏవి సురేష్ బాబు మాట్లాడుతూ వేటపాలెం రోటరీక్లబ్ సేవా భావంతో చేస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొన్న గర్భిణీలకు, రోటరీ క్లబ్‌తో సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అక్కల చంద్రశేఖర్ రెడ్డి, ఫాస్ట్ ప్రెసిడెంట్ బి.మోహన్ రావు, కారంజేటి శివరామకృష్ణ, సభ్యులు వూట్ల వెంకటేశ్వర్లు, పోలకం చంద్రశేఖర్ హాజరైనారు.

# కదిరి బాబురావు కళాశాలలో ఏటిఎం ఏర్పాటు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరి బాబురావు వ్యవసాయ ఉద్యాన కళాశాల ఆవరణలో కెనరాబ్యాంకు కనిగిరిశాఖ అధ్వర్యంలో ఏటీయం నిర్మాణం పూర్తిచేసినట్లు త్వరలోనే ప్రారంభిస్తామని బ్యాంక్ మేనేజర్ తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులు పరిసర గ్రామాల ప్రజలు కెనరాబ్యాంకు ఏటియం సేవలను ఉపయోగించుకోవాలని నగదు నిత్యం అందుబాటులో ఉంచుతున్నట్లు ఏటియం ద్వారా జమలు చేయవచ్చునని అదేవిధంగా నగదు తీసుకోవచ్చునని ఖాతాదారులు విద్యార్థులు, సిబ్బంది ఏటియం సేవలను ఉపయోగించుకుని బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని మేనేజర్ తెలిపారు.

# మాజీ మండల టిడిపి మహిళ అధ్యక్షురాలు మృతి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పోలవరం గ్రామానికి చెందిన మండల టిడిపి మహిళ అధ్యక్షురాలు జాష్టి హైమావతి అనారోగ్యంతో మృతి చెందారు. అనారోగ్యంతో ఒంగోలులో ఒక హాస్పిటల్లో చికిత్స పొందుతూ ఆమె మృతి చెందారు. ఆమె మృతదేహానికి మాజీ మండల టిడిపి అధ్యక్షులు సోమేపల్లి శ్రీను, దర్శి నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు మేదరమెట్ల వెంకట్రావు నివాళులర్పించారు. హైమావతి కుటుంబ సభ్యులకు దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# భాష్యం స్కూలు విద్యార్థులకు డ్రగ్స్, సెల్‌ఫోన్స్ వాడకంపై అవగాహన సదస్సు



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని భాష్యం స్కూల్లో డ్రగ్స్ మరియు సెల్ఫోన్ వాడకం పట్ల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ వెంకట కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులతో, ఉపాధ్యాయులతో ఏ విధంగా నడుచుకోవాలో ఏ విధంగా నడుచుకోకూడదు అని వివరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ జయకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి ప్రోగ్రామ్స్ విద్యార్థిని విద్యార్థులకు ఎంతో సహాయ పడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన భాష్యం మేనేజ్మెంట్‌కి ప్రకాశం జోనల్ ఇంచార్జ్ శ్రీకృష్ణ గణేష్‌కి ప్రిన్సిపల్ హెచ్‌ఎం స్టాఫ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఆదర్శపాలనలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు

## మండల టిడిపి అధ్యక్షుడు వెంగయ్య



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం ఆదర్శపాలనలో రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించినట్లు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు (వెంగయ్య) పలువురు నాయకులు అన్నారు. టిడిపి అధిష్టానం పిలుపు మేరకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో సోమవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమం పట్టణ టిడిపి అధ్యక్షుడు తోటచిన్నా అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక యస్సీ కాలనీలో పలువీదుల్లో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు రాష్ట్రాభివృద్ధి ఎన్నికల హామీలు అమలు తదితర అంశాలపై ముద్రించిన కరపత్రాలు ప్రజలకు అందించి కూటమి ప్రభుత్వ సుపరిపాలన గురించి వివరించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, సీనియర్ నాయకులు యన్.సి.మాలకొండయ్య, ఏ.రామ కృష్ణంరాజు, పట్టణటిడిపి అధ్యక్షుడు తోట చిన్నా, నాయకులు బత్తుల వెంకటాద్రి,చావా చంద్ర శేఖర్, కె.వెంకటకొండయ్య, కోటగిరి ప్రసాద్, బి.శ్రీను, భూషణం, నాగరాజు, స్థానిక కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# బాలల అక్రమ రవాణాపై అవగాహన




కనిగిరి, మేజర్‌న్యూస్: బాలల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా పోరాడడానికి కలిసి పనిచేద్దామని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. సోమవారం కనిగిరి ఆర్టీసి బస్టాండ్ లో కనిగిరి డివిజన్ బంగారు బాల్యం కమిటి, గుడ్‌హెల్ప్ ఫౌండేషన్, సార్డ్స్ సంస్థ సహకారంతో డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ఆధ్వర్యంలో ప్రయాణీకులకు, ముఖ్యంగా మహిళలకు, పిల్లలకు, ఆర్‌టిసి సిబ్బందికి మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా జరుగుతున్నట్లు అనుమానం వచ్చినా బస్టాండ్‌లో అనుమానితులను గమనించిన వెంటనే సహాయం కోసం సంప్రదించాల్సిన హెల్ప్‌లైన్ నంబర్లు 1098, 100, 112, పోలీసులకు లేదా ఇతర సంబంధిత అధికారులకు సమాచారం తెలియజేయాలని వివరించారు. కార్యక్రమంలో ఆర్.టి.సి ఎ.ఎస్.ఐ కమాల్ సాహెబ్, ప్రయాణికులు, ఆర్‌టిసి ఉద్యోగులు, గుడ్ హెల్ప్ ప్రతినిధులు, సార్డ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



# నేతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే ఆనందబాబు






భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: నేతన్నల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మాజీ మంత్రి,వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు.సోమవారం మండలంలోని ఐలవరం గ్రామంలో శ్రీ భద్రావతి సమేత శ్రీ భావనారుషి,పద్మశాలీయ కళ్యాణ మండపంలో జరిగిన సభకు చేనేత జౌళి శాఖ ఏడిఓ పడమట వెంకటరావు అధ్యక్ష వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ నేత కార్మికుల వర్క్ షెడ్డుల కొరకు ప్రభుత్వం ఒక్కొక్కరికి లక్ష ఇరవై వేల రూపాయలు అందిస్తున్నదన్నారు. గతంలో ఒక్కొక్కరికి రూ 60,000 లు ఇవ్వటం జరిగిందని,రెండో విడతగా నేడు 35 మందికి రూ 21 లక్షల విలువైన చెక్కులను అందించడం జరుగుతున్నదని ఎమ్మెల్యే తెలిపారు.అదేవిధంగా త్రిఫ్ట్ ఫండ్ కింద 54 మందికి ఏడు లక్షల రూపాయలు అందించడం జరిగిందన్నారు.గ్రామానికి సంబంధించి చెరుకుపల్లి-భట్టిప్రోలు మెయిన్ రోడ్డుకు పోయే ప్రధాన రహదారి ఏడు సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదని,కూటమి ప్రభుత్వం వచ్చిన మొదట్లోనే రూ 50 లక్షల నిధులను కేటాయించి సిమెంట్ రోడ్డుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రానున్న రోజుల్లో ప్రభుత్వం నేతన్నలకు మరిన్ని రాయితీలు కల్పిస్తుందని ఎమ్మెల్యే ఆనందబాబు భరోసా కల్పించారు.సభలో నేతన్నలకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం చిన్నారులకు నోటు పుస్తకాలను 200 మంది విద్యార్థులకు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వంగా సామి రెడ్డి వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,చేనేత శాఖ డివో.డి వెంకటేశ్వరరావు,భట్టిప్రోలు తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో ఎస్ వెంకటరమణ,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా,జడ్పిటిసి సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి,మాచర్ల నాగరాజు, దీపాల శివప్రసాద్,పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో చేనేత కార్మికులు,మహిళలు పాల్గొన్నారు.



## కనిగిరి ప్రజల సంక్షేమమే నా ధ్యేయం

**- ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి**

కనిగిరి, మేజర్‌న్యూస్: వరల్డ్ హెపటైటిస్ డే సందర్భంగా కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో ఉచిత హెపటైటిస్ నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. సోమవారం జననీ చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత హైపటైటిస్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం ప్రజల ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా




ఉండటమే మా ధ్యేయం అని పేర్కొన్నారు. ఈ శిబిరంలో మొత్తం 640 మందికి పరీక్షలు నిర్వహించగా, అందులో ముగ్గురికి హెపటైటిస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. వీరికి తక్షణమే అవసరమైన వైద్యాన్ని అందించేందుకు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. హెపటైటిస్ వంటి వ్యాధులు తొందరగా గుర్తిస్తే మందుల వాడకంతో వ్యాధి తీవ్రతను తగ్గించుకుని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చునని తెలియజేశారు. ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలని ప్రజలకు సూచి ంచారు. ఈ వైద్య శిబిరంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ.సృజన, వైద్యాధికారి డాక్టర్ వెంకట ఫణి, మెడికల్ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో వేగం పెంచాలి: కలెక్టర్

**సూర్య ప్రతినిధి బాపట్ల**



బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలులో అధికారులు వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై అధికారులు, బయర్లతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగింది.బ్లాక్ బర్లీ పొగాకును ప్రతిరోజు 325 మంది రైతుల నుంచి 650 టన్నులు తగ్గకుండా కొనుగోలు చేయాలని కలెక్టర్ చెప్పారు. గడిచిన వారంలో 1,765 టన్నులు కొనుగోలు చేసినట్లు వివరించారు. ప్రస్తుతం జిల్లాలో 13 పొగాకు కొనుగోలు కేంద్రాలు నడుస్తున్నాయన్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని దృష్టిలో ఉంచుకుని పొగాకు కంపెనీలు విస్తృతంగా కొనుగోలు ప్రక్రియలో పాల్గొనాలన్నారు. ఇప్పటివరకు బాపట్ల జిల్లాలో ఐటిసి కంపెనీ 3,835 మెట్రిక్ టన్నులు పొగాకును కొనుగోలు చేసిందన్నారు. అలాగే జిపిఐ కంపెనీ 3,861 మెట్రిక్ టన్నులు పొగాకును, పిటిపి కంపెనీ 1,700 మెట్రిక్ టన్నులు పొగాకును, అలయన్స్ కంపెనీ ఒక వెయ్యి మెట్రిక్ టన్నులు పొగాకును, వి ఎస్ టి కంపెనీ 900 మెట్రిక్ టన్నులు పొగాకును, మిగిలిన కంపెనీలన్నీ కలిపి మొత్తంగా 32 వేల మెట్రిక్ టన్నుల పొగాకును రైతుల నుంచి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేసినట్లు వివరించారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన పొగాకును 4.40 లక్షల మెట్రిక్ టన్నుల వరకు నిల్వ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ చెప్పారు. మరో 2.0 లక్షల మెట్రిక్ టన్నులు పొగాకును నిల్వ చేయడానికి పొరుగు జిల్లాలలో గోదాములను పరిశీలిస్తున్నామ న్నారు. పొగాకు కొనుగోలు ప్రక్రియకు రెండు నెలలు గడువు ఇవ్వాలని కంపెనీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఆగస్టు 31వ తేదీ వరకు 2,500 మంది రైతుల నుంచి కొనుగోలు చేయడానికి షెడ్యూల్ ఇచ్చామన్నారు. బాపట్ల జిల్లాలో 13,777 మంది రైతుల పేర్లను యాప్ లో నిక్షిప్తం చేశామన్నారు. జిల్లా ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, మార్క్ ఫెడ్ డిఎం కరుణశ్రీ, ఎస్ డి సి లవన్న, పొగాకు కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.




## ఎరిక్షన్‌బాబుకు సన్మానం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు అధ్యక్షతన దోర్నాలలో స్వర్గీయ నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహం ఆవిష్కరణ మహోత్సవ సభ చరిత్రలో కని విని ఎరుగని రీతిలో సూపర్ సక్సెస్ అయినందున యర్రగొండపాలెం తెలుగుదేశం నియోజక వర్గ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకి శాలువా కప్పి ధన్య వాదాలు శుభాకాంక్షలు తెలియజేశారు. పసుపు సైనికుడు ఒంగోలు పార్లమెంట్ టి.ఎన్.టీ.యు.సి. ప్రధాన కార్యదర్శి ఈదర మల్లయ్య, మండల యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి యలకపాటి చెంచయ్య అభినందనలు తెలియజేశారు.

## 'సుపరిపాలనలో తొలి అడుగు'లో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా సోమవారం సాయంత్రం గిద్దలూరు మండలం, ముండ్లపాడు గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది పాలనా కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని మహిళలకు, ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నవ రత్నాల పేరుతో ప్రజల నడ్డి విరిచాడని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తుంటే, కళ్ళు ఉండి చూడలేని వైసీపీ పాలకులు విమర్శించటం సిగ్గు చేటు అన్నారు. గత ఐదేళ్ల పాలనా కాలమంతా బటన్ నొక్కటం తప్ప రాష్ట్రానికి చేసిందేమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కడియం శేషగిరి గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, జడ్పీటీసీ సభ్యులు బుడత మధుసూదన్, ఏఎంసి వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, సొసైటీ బ్యాంకు చైర్మన్లు దుత్తా బాల ఈశ్వరయ్య, ముచ్చుకుంట్ల రామసుబ్బయ్య, డైరెక్టర్లు వినుకొండ చిన్న, బాదుల్ల, కో ఆప్షన్ మెంబర్ పఠాన్ సయ్యద్ ఖాన్, శీలం కృష్ణమూర్తి, సయ్యద్ బాషా, మండ్ల రంగనాయకులు, ఆరిగేల వీరనారాయణ, సూరె మహేష్, అశోక్ నాయక్, రెక్కల లక్ష్మి నారాయణ రెడ్డి, బత్తుల శ్రీను, కొమ్మునూరు సర్పంచ్ కర్ణాటి రామసుబ్బారెడ్డి, పసుపుల మల్లీశ్వరయ్య, మండల నాయకులు నంది శ్రీను, చెన్నబోయిన రామకృష్ణ, దప్పిలి శ్రీనివాసరెడ్డి, నారాయణ రెడ్డి, మంద రంగస్వామి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





## మున్సిపాలిటీలో తాగునీటి పరిష్కారానికి కృషి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. సోమవారం మున్సిపాలిటీ అత్యవసర సమావేశం మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ కి రామతీర్థం నుండి పైపు లైన్లు ద్వారా త్రాగునీరు సరఫరా చేసేందుకు రూ.150 కోట్ల నిధులు మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పా రు. కనిగిరి పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులతో అభి వృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలోని అన్ని వార్డుల లో మౌలిక వసతులైన సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు గుర్తించి వార్డుకు 10 లక్షలు చొప్పున కేటాయించాలని సూచించారు. పులి వెంకటరెడ్డి పార్కును శుభ్రం చేయించి సౌకర్య వంతంగా ఉండేలా చూడాలని మునిసి పల్ కమీష నర్ ను ఆదేశించారు. కనిగిరి పట్టణం ప్లాస్టిక్ రహిత పట్ట ణంగా రూపుదిద్దేందుకు ప్రజాప్రతినిధులు, మునిసిపల్, సచివాలయ సిబ్బంది కృషి చేయాలన్నారు. మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్లు పులి శాంతి, మాణిక్యరావు, కో ఆప్షన్ సభ్యు లు చింతం శ్రీను, అబ్రహం లింకన్ కౌన్సిలర్లు రామన బోయి న ప్రశాంతి, తమ్మనేని సుజాత, పి.దీప, డి.సత్యవతి, సయ్యద్ రిజ్వానా ఖాలక్, సతీష్, ఏఈ మాధవరావు, టిపి ఎస్ సువర్ణకు మార్, మునిసిపల్ సిబ్బంది ప్రదీప్, చెన్న కేశవ పాల్గొన్నారు.

## ఎస్టీ నివేశన స్థలాలకు మౌలిక వసతుల కల్పనకు అధికారులు పరిశీలన



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన నిజా ంపట్నం లో ఉన్న 80 ఎస్టి కుటుంబాల వారికి గత వైసిపి ప్రభుత్వం లో నివేశ స్థలాలు మంజూరు కాగా అక్కడ గృహాలు నిర్మించుకుని జీవించేందుకు ఆ స్థలాలకు ఎటు వంటి మౌలిక వసతులు లేవని మాకు వసతులు కల్పి ంచి మమ్మల్ని ఆదుకోవాలని కొద్ది రోజుల క్రితం బాపట్ల లోని ఎస్టిలకు ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట మురళి కి ఎస్టీలు ఫిర్యాదు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా శాఖల జిల్లా అధికారులు ఎన్నార్ జీఎస్, పం చాయితీ రాజ్, విద్యుత్ శాఖ, ఆర్డబ్ల్యూ ఎస్, హౌసింగ్, తది తర జిల్లా అధికారులు సోమవారం నిజాం పట్నం పంచా యతీ ఎక్స్ మిల్టీ కాలనీ ప్రక్కనే ఎస్టీలకు మంజూరైన నివేశ స్థలాలను అధికారులు పరిశీలించారు. నివేదిక తయారుచేసి కలెక్టర్‌కి అందజే స్తున్నట్లు త్వరలోనే ఎస్టీలకు మంజూరైన నివేశ స్థలాలకు మౌలిక వసతులు నిర్మించనున్నట్లు వారు చెప్పారు. ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీ వో కుమార స్వామి, పంచాయితీ కార్యదర్శి ఎం. శ్రీనివాస రావు, హౌసిం గ్ ఏఈ లక్ష్మణ్ నారాయణ, ఎస్టీ కటుంబాలవారు ఉన్నారు.



# అర్జీదారుల్లో ఆనందం నింపాలి

## గడువులోపు సమస్యలను పరిష్కరించాలి

## 'మీ కోసం'లో జిల్లా కలెక్టర్ అధికారులకు ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: తతమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో పిజిఆర్ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన చేసి, అర్జీదారులు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని మీకోసం సమావేశ హాలు నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అర్జీల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాతో పాటు జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, జిల్లారెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఎస్డిసీలు వరకుమార్, శ్రీధర్‌రెడ్డి, జాన్సన్, పార్థసారధి, కుమార్‌లు హాజరై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలకు పరిష్కారం చూపేలా సంబ ంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తి గతంగా పరిశీలించి అర్జీదారులుబ సంతృప్తిచెందేలా ఎండార్స్మెంట్ ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా వివాహానికి ముందు ఎదుర్కొనే సవాళ్లు, ఇతర సంబంధిత విషయాలపై మార్గదర్శకత్వం పొందేలా ఏర్పాటు చేసిన ప్రీ-మెరిటల్ కౌన్సెలింగ్ కేంద్రాల సేవలపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియ, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఐసిడిఎస్ పిడి సువర్ణ, తదితర అధికారులతో కలసి ఆవిష్కరించారు.

# మాగుంట చొరవతో పాలేరుపై వంతెన, రెండు రోడ్లు మంజూరు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివా సులురెడ్డి ప్రత్యేక చొరవతో జిల్లాలో పాలేరుపై వంతెన, రెండు రోడ్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన పథకం క్రింద ఏంతో కాలంగా పెండిం గులో ఉన్న పాలేరునదిపై హై లెవెల్ వంతెన, పెళ్లూరు నుండి కొణిజేడు, టంగుటూరు, తాళ్ళపాలెం రోడ్డు నుండి పాకల వరకు రెండు రోడ్లు మంజూరు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించవల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని 2024 మార్చి నెలలో కోరారు. మాగుంట విజ్ఞప్తికి రాష్ట్ర ప్రభుత్వ పంచాయతీ రాజ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ 2025 జూలైలో సదరు పనులకు పరిపాలన అనుమ తులు ఇచ్చారు. పొన్నలూరు మండలం, ముప్పాళ్ళ గ్రామం వద్ద పాలేరునదిపై హైలెవెల్ వంతెన నిర్మాణానికి రూ.27.83కోట్లు, ఒంగోలు మండలంలో పెళ్లూరు గ్రామం నుండి కొణిజేడు గ్రామం వరకు రోడ్డు నిర్మాణానికి రూ.4.50కోట్లు, టంగుటూరు మండలం టంగుటూరు, తాళ్ళపాలెం రోడ్డు నుండి పాకల వరకు రోడ్డు నిర్మాణానికి రూ.5.60కోట్లు మంజూరు చేశారు. ఈ సందర్భంగా సిఎం నారా చంద్రబాబుకి, పంచాయత్ రాజ్ శాఖ మంత్రి కె.పవన్‌కళ్యాన్‌కి, సాంఘిక సంక్షేమ మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామికి ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాధితులకు సత్వర న్యాయం: ఎస్పీ

## జిల్లా పోలీస్ 'మీకోసం'లో 84 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం, బాధితులకు తక్షణ న్యాయం అందించడమే మా లక్ష్యమని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిం చిన మీకోసం కార్యక్రమంలో 84ఫిర్యాదులు అందాయి. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యల గురించి ఎస్పీ పోలీస్ అధికారులుకు విన్నవించుకున్నారు. పోలీస్ అధికారులు ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అందిన ఆయా ఫిర్యాదులపై ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. మహిళపోలీస్‌స్టేషన్ డిఎస్పీ రమణకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ రంగాన్ని అదానికి అప్పగించే కుట్రలను మానుకోవాలి: బిఆర్ గౌస్

## జిల్లా విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడించిన కాంగ్రెస్ శ్రేణులు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేస్తూ రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అదానీకి అప్పగించే కుట్ర చేస్తుందని, ఈ ప్రయత్నాలను వెంటనే ఆపకపోతే ప్రజా క్షేత్రంలో తగిన మూల్యం చెల్లించక తప్పదని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ విధానాలకు నిరసనగా ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బి.ఆర్ గౌస్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి సోమవారం ఉదయం ఒంగోలులో ఉన్నటువంటి జిల్లా విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడించి, ప్రధాన ద్వారం ముందు బైఠాయించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అదానితో చేసుకున్న సెకి ఒప్పందాన్ని రద్దుచేసి, స్మార్ట్ మీటర్ల విధానాన్ని అడ్డుకుంటామని, అదేవిధంగా గత ప్రభుత్వంలో చేసుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ఈరోజు అవే ఒప్పందాలను అమలు చేస్తుందన్నారు. వెంటనే స్మార్ట్ మెంటల్ ప్రక్రియను ప్రభుత్వ నిలిపివేయాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడానికి వెనకాడబోమని గౌస్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రౌఫ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దాసరి రవి, జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు ఉంగరాల శ్రీనివాసరావు, ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాయపాటి గిడియన్, యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ సుభాన్, గుత్తి రాజు, షేక్ ఇమామ్, కరీం బాషా, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# వేమవరం, కోనేటిపురం గ్రామాల్లో సుపరిపాలన తొలిఅడుగు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల పరిధిలో గల సూరేపల్లి,కోనేటిపురం గ్రామాల్లో సుపరి పాలన తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా శాసన సభ్యులు నక్కా ఆనందబాబు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాలను పంచారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమము సురేపల్లి శివారు వేమవరం, కోనేటిపురం గ్రామాలలో నిర్వహించడం జరిగింది. సుపరిపాలనలో -తొలిఅడుగు కార్యక్ర మాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశ పెడుతూ గ్రామములోని త్రాగునీటి సమస్యలను,విద్య, వైద్యం మొదలగు వసతుల గురించి తెలుసుకుని ఆయా సమస్యల పట్ల ఆయా శాఖల అధికారులతో సత్వరమే మాట్లాడి సమస్యల పరిష్కారానికై ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింద న్నారు.వారు చూపిన మార్గంలోనే మనమందరం కలిసికట్టుగా రోజుకు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగే గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వారికి తెలియజేసి,వారి సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకురావాలన్నారు.పార్టీ శ్రేణులు నాయకులు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేయు సమయంలో వెంటనే అక్కడే మొబైల్ ఫోన్లలో మై టిడిపి ఆప్ లో ప్రోగ్రాంను విధిగా అప్లోడ్ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వాకా ఆనంద శేషుబాబు, బుర్ర శేషగిరిరావు,కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్విస్ కాలేజీ ఆఫ్ ఫార్మసీలో సైబర్ అవగాహన




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ – జూలై 28, 2025 క్విస్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ సోమవారం సమగ్ర సైబర్ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించింది, విద్యార్థులు, అధ్యాపకులు మరియు స్థానిక సమాజ సభ్యులతో సహా 400 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొన్నారు. సైబర్ నేరాల ముప్పుల ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యాన్ని ఎదుర్కోవడానికి హాజరైన వారికి కీలకమైన జ్ఞానం, వ్యూహాలను అందిం చడం ఈ కార్యక్రమం లక్ష్యం. ఈ కార్యక్రమానికి ఉన్నత స్థాయి సైబర్ క్రైమ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, స్థానిక సబ్-ఇన్‌స్పెక్టర్ సహా విశిష్ట అతిథులు హాజరయ్యారు, వారు చట్ట అమలు దృక్పథం నుండి అమూల్యమైన అంతర్దృష్టుల ను అందించారు. డిజిటల్ స్థలాలను కాపాడటంలో విద్యా సంస్థలు, పోలీసు అధికారుల మధ్య సహకార ప్రయత్నాల కీలకమైన ప్రాముఖ్యతను వారి ఉనికి నొక్కి చెప్పింది. ఈ కార్యక్రమం ముఖ్యాంశం భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ సైబర్ రాయబారి ఎండూరి కరుణాకర్ ఇచ్చిన అంతర్దృష్టి ప్రసంగం. కరుణాకర్ "సైబర్ నేర బెదిరింపులు" అనే అంశంపై ఆకర్షణీయమైన ప్రజెంటేషన్ ఇచ్చారు. ఫిషింగ్, ఆన్‌లైన్ మోసం నుండి గుర్తింపు దొంగతనం, సైబర్ బెదిరింపుల వరకు వివిధ రకాల సైబర్ నేరాలను నిశితంగా వివరించారు. పోలీసు అధికారులు సైబర్ సంఘటనలను నివేదించడానికి ఆచరణాత్మక చిట్కాలను పంచుకున్నారు. బాధితులకు అందుబాటులో ఉన్న వనరులను హైలైట్ చేశారు. "నేటి డిజిటల్ ఆధారిత ప్రపంచంలో, సైబర్ భద్రత అనేది కేవలం సాంకేతిక సమస్య కాదు, ప్రాథమిక జీవిత నైపుణ్యం. 400 మందికి పైగా పాల్గొనేవారి నుండి వచ్చిన అద్భుతమైన స్పందన సైబర్ బెదిరింపుల గురించి పెరుగుతున్న అవగాహన, ఆందోళనకు నిదర్శనం. డిజిటల్ ప్రపంచాన్ని మరింత సురక్షితంగా నావిగేట్ చేయ డానికి మా కమ్యూనిటీకి అధికారం ఇచ్చిన అమూల్యమైన సహకారానికి సైబర్ క్రైమ్ సిఐ శ్రీ సూర్యనారాయణ, సైబర్ కోర్ బృందం, స్థానిక ఎస్సై ముఖ్యంగా ఎండూరి కరుణాకర్‌లకు మేము కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య www.suryaa.com



## స్వతంత్ర్య దినోత్సవ ఛాంపియన్ కప్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వతంత్ర దినోత్సవం ఛాంపియన్ కప్ క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్‌ను ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ ఆవిష్కరించారు. ఆగస్టు 15, 79వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ 6, 7, 8 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థి యువజన చేసే ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ గత పది సంవత్సరాల నుంచి జరుగుతుందని విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్ తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో మేయర్ గంగాడ సుజాత, టి. అరుణ, యువజన జేఏసి నాయకులు జాన్సన్, ఈస్టర్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దనజ్యోతి పదవీ విరమణ సన్మానం



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న ఎండ్లూరి ధనజ్యోతి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన తర్వాత పదవీ విరమణ సహజమని, విధులలో ఉన్నప్పుడు ఆ వృత్తికి ఎంత న్యాయం చేశామని ఆలోచించాలన్నారు. పదవి విరమణ చేసిన ఎండ్లూరి ధనజ్యోతి మాట్లాడుతూ 398 రూపాయల జీతంకు చేరానని, అందరూ ఎగతాళి చేశారని అయినా వెనక్కు తగ్గకుండా ఉపాధ్యాయ వృత్తి అంటే ఇష్టమని అందుకే చేరడం జరిగిందన్నారు. అనంతరం వారి దంపతులను ఉపాధ్యాయులు బంధుమిత్రులు ఘనంగా శాలువాలతో సన్మాన సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ హరిబాబు, స్కూల్ ఫస్ట్‌అసిస్టెంట్ సాయి కిషోర్, విశ్రాంత ఉపాధ్యాయుడు చిరంజీవి ఉపాధ్యాయులు బంధువులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కొండెపి పంచాయతీకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల

కొండెపి, మేజర్‌న్యూస్: కొండెపి పంచాయతీ ఎన్నికలకు దాదాపు 14 సంవత్సరాల నిరీక్షణకు సోమవారంతో తెరపడింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని కొండెపి పంచాయతీకి ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం విడుదల చేసినట్లు ఎంపీడీవో రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 30వ తేదీన కొండెపి పంచాయతీకి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు తెలిపారు అదే రోజు ఉదయం 10:30 నుంచి ఆగస్టు ఒకటవ తేదీ సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. రెండవ తేదీ ఉదయం 8 గంటల నుంచి, మూడవ తేదీ సాయంత్రం 5 గంటల వరకు స్క్రూటినీ ప్రక్రియ జరుగుతుందని, నాలుగవ తేదీ తిరస్కరణకు గురైన నామినేషన్ల జాబితా విడుదల, 5వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ, మూడు గంటల తర్వాత అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తామని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ అనివార్యమైతే 10వ తేదీ ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించి మధ్యాహ్నం రెండు గంటల నుంచి కట్టల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని అన్నారు.ఓట్లు లెక్కింపు ప్రక్రియ పూర్తయిన వెంటనే గెలిచిన అభ్యర్థిని ప్రకటిస్తామని, రీపోలింగ్ అవసరమైతే 12వ తేదీ ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు రీపోలింగ్ నిర్వహించి మధ్యాహ్నం రెండు గంటల తర్వాత ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించి గెలిచిన అభ్యర్థిని ప్రకటిస్తామని తెలిపారు.

## నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**– పల్లెనిద్రలో సిఐ భీమానాయక్**



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ప్రజలు సైబర్ మోసాలకు గురికాకుండా నేరాలపట్ల అప్రమత్తంగా జాగ్రత్తగా ఉండాలని పామూరు సిఐ భీమానాయక్ గ్రామస్తులకు సూచించారు. ఆదివారం రాత్రి మండలంలోని కోవిలం పాడు గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామా నికి చెందిన నాయకులు ప్రజలతో సమావేశం నిర్వహించిన సిఐ మాట్లాడుతూ గ్రామాల్లో బాల్యవివాహాలు అరికట్టాలని అపరిచిత వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండాలని రాత్రివేళల్లో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ తమలక్ష్యమని ప్రజలు పోలీసులతో ఫ్రెండ్లీపోలీసుగా వ్యవహరించి సమాజంలో నేరాలు దొంగతనాలు జరగకుండా చూడాలని అవసరమైన పక్షంలో పోలీసువారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ భీమానాయక్, పోలీసుసిబ్బంది, గ్రామస్థులు ఉన్నారు.

## గురుకులాలకు కొత్తరూపు





**మొదటి పేజీ తరువాయి** విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు.

**ఇవిగో సాక్ష్యాలు**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, గురుకులాలు కొత్తరూపును సంతరించుకున్నాయి. విద్యార్థినీ విద్యార్థులకు ఎక్కడా వసతి విషయంలో అసౌకర్యం కలగకుండా మరమ్మతు పనులకు శ్రీకారం చుట్టారు. ఇప్పటి సుమారు రూ.143 కోట్లతో సంక్షేమ హాస్టళ్ళల్లో ఆధునీకరణ పనులను 80 శాతం పూర్తి చేశారు. పేద విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అనునిత్యం అధికార యంత్రాంగం పర్యవేక్ష ఉంటుంది. విద్యార్థుల గదులు, స్నానాలు గదులు, గంట గదులు, హాస్టళ్ళు ఆవరణం ఎంతో పరిశుభ్రత ఉండేలా పర్యవేక్షిస్తున్నారు.

**బ్లూ మీడియా అవాస్తవాలను ప్రజలు నమ్మరు: మంత్రి స్వామి**

సాంఘిక సంక్షేమ హాస్టళ్లలపై బ్లూ మీడియా చేస్తున్న అవాస్తవాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని మంత్రి డా. డోల శ్రీబాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వంపై వైసీపీ, బ్లూ మీడియా అదే పనిగా విషం చిమ్ముతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే ప్రజలు ఛీ కొట్టినా ఇంకా వైసిపికి బుద్ధి రాలేదని అన్నారు. ఇప్పటికైన సుపరిపాలన అందిస్తున్న కూటమి సర్కార్‌పై విషం చిమ్మడం మానుకోవాలని మంత్రి డా. స్వామి హితవు పలికారు. లేదంటే మళ్లీ ప్రజాగ్రహానికి గురికాక తప్పదని వైసిపికి హెచ్చరించారు.

## స్మార్ట్ మీటర్ల బిగింపును అడ్డుకోండి

**సిఐటీయు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు పిలుపు**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: స్మార్ట్‌మీటర్ల బిగింపును ఎక్కడికక్కడ అడ్డుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు పిలుపునిచ్చారు. పంగులూరి కృష్ణయ్య భవనంలో సిఐటియు మండల కమిటీ విస్తృత సమావేశం బి ఓబులేషు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కాలం సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల పైన విద్యుత్ భారాలు మోపటానికి కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు పూనుకున్నాయని ప్రజలపై విపరీతమైన భారాలు మోపే విద్యుత్తు స్మార్ట్ మీటర్లును రద్దు చేయాలని,బిగించిన స్మార్ట్ మీటర్లు వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్లు వ్యతిరేకిస్తూ, ఇందనపు సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని, ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని ఆగస్టు 5న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విద్యుత్తు శాఖ కార్యాలయం వద్ద జరిగే ధర్నాల్లో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. స్మార్ట్ మీటర్ల బిగింపుతో రానున్న రోజుల్లో విద్యుత్ రంగం మొత్తం అదాని చేతుల్లోకి వెళుందని గృహ, వ్యవసాయ అవసరాలకు విద్యుత్తు కొనుగోలు చేసి వాడుకోవాల్సిన పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు ఇదే జరిగితే మరో విద్యుత్ ఉద్యమం తప్పదని సమావేశంలో అన్నారు సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు మండల నాయకులు సుగ్గు శ్రీను, ఇట్టా నాగయ్య, పాలేటి ఏడుకొండలు, దాసరి సురేష్ జి అప్పలనాయుడు, రాఘవరెడ్డి, జోగల్ కనకరాజు,వెంకటేశు తదితరులు పాల్గొన్నారు

## కౌలు రైతులకు సులభంగా గుర్తింపు కార్డులు ఇవ్వాలి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: కౌలు రైతులకు సులభంగా గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని కోరుతూ సోమవారం కొనకనమిట్ల సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో కౌలు రైతులు వినతి పత్రం అందజేశారు. సమగ్రమైన కౌలు చట్టాన్ని తక్షణమే తీసుకురావాలి, గుర్తింపు కార్డు పొందిన ప్రతి కౌలు రైతుకు భూ యజమాని తీసుకున్నా రుణంతో సంబంధం లేకుండా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం ఆర్.బి.ఐ నిబంధనల మేరకు రెండు లక్షల వరకు హామీలేని రుణాలు అందించాలని, కౌలు రైతు సమస్యలు తీర్చాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పీవీ కొండయ్య, నాయకులు కే కోటేశ్వరరావు, ఎస్ వెంకటేశ్వర్లు, కాశిరెడ్డి, ఏ శ్రీను, కే కొండలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గ్రీన్ పాస్‌పోర్ట్ బుక్




తాళ్లూరు, మేజర్‌న్యూస్: విద్యార్థుల ఇంటి వద్ద పాఠశాలల్లో మొక్కలు నాటుట కొరకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సందర్భంగా స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన " అమ్మ పేరుతో ఒక మొక్క" పథకంలో భాగంగా విద్యార్థులకు సరఫరా చేసిన మొక్కలను నాటి సంరక్షణ చేసి పెంచి పెద్ద చేస్తున్నందుకుగాను వారికి గ్రీన్ పాస్‌పోర్ట్ బుక్‌ను ప్రతి విద్యార్థికి రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ సరఫరా చేయడం జరిగింది. గ్రీన్ పాస్‌పోర్ట్ పుస్తకములో విద్యార్థుల పేర్లు, వారు నాటిన మొక్క శాస్త్రీయ నామము , మొక్క పెరుగుదల ఎలా ఉంది , సంరక్షణ ఎలా ఉంది అనే వివరాలు పూరించవలసి ఉంటుంది. ఈ పుస్తకము 2025 నుండి 2028 వరకు మూడు విద్యా సంవత్సరాలకు ప్రతి సంవత్సరము ఒక మొక్క నాటడం ద్వారా గ్రీన్ పాస్‌పోర్ట్ పుస్తకము విద్యార్థులకు సర్టిఫికెట్ లాగా, మొక్కల పెంపుదల పట్ల ఆసక్తి కలిగించుటకు, పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడుతుందని ప్రభుత్వము, విద్యాశాఖ అధికారులు గ్రీన్ పాస్‌పోర్ట్ పుస్తకమును ( సర్టిఫికెట్ ) ప్రతి పాఠశాలకు, మొక్క నాటిన ప్రతి విద్యార్థికి పంపిణీ చేయడం జరిగింది.

## ప్రభుత్వ భూమిపై రాత్రి డోజర్ దాడులు



**మొదటి పేజీ తరువాయి** భూమిగా ధృవీకరించారు. అయినా అదే స్థలంలో మళ్లీ రాత్రివేళల్లో యథేచ్ఛగా పనులు జరుగుతుండటంపై గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌ను కలిసి సమస్యను వివరించారు. అయితే ఈ వ్యవహారాన్ని మీడియా వెలుగులోకి తేవాలని ప్రయత్నించిన సమయంలో ఆక్రమణదారులు 'సూర్య' విలేకరిని లక్ష్యంగా చేసుకుని 'వార్త రాస్తే తేడా తీస్తాం' అంటూ బహిరంగంగా బెదిరింపులకు దిగారు. ప్రభుత్వ భూములపై ఉన్న కన్ను తొలగించి వాస్తవంగా పేదలకు వ్యవసాయ భూమిగా ఇవ్వాలని కాలుష్య రాజకీయాలను అడ్డగించాల్సిన బాధ్యత అధికారులదని స్పష్టం చేస్తున్నారు. జాతీయ రహదారి పక్కన ఉండటం అధికార పార్టీకి చెందిన పలువురు నేతల అండదండలు ఉండటమే ఈ కబ్జా ప్రయత్నాలకు కారణమని పలువురు అంటున్నారు. అధికారులు తక్షణమే రంగంలోకి దిగి ప్రభుత్వ భూమిని కాపాడి నిరుపేదలకు పంచాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## బర్లీ రైతుల కోసమే కొనుగోలు కేంద్రాలు

**మొదటి పేజీ తరువాయి** అంతకంటే ఎక్కువ ఉన్న రైతుల దగ్గర నుంచి మరలా కొనుగోలు చేస్తామన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుంజి వెంకటరావు ఎమ్మెల్యే ఏలూరి పొగాకు సమస్య మీద ప్రత్యేక చోరవ తీసుకుని సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల దగ్గరకు గత మూడు నెలల నుంచి ఇంటి పట్టున లేకుండా తిరుగుతూనే ఉన్నారన్నారు. పొగాకు రైతుల సమస్యను తన సమస్యగా భావించి ప్రభుత్వంతో మాట్లాడి మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు శ్రీకారం చుట్టి రైతులకు మేలు చేద్దామని నిరంతరం పరితపిస్తున్న వ్యక్తి ఎమ్మెల్యే ఏలూరి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, పిఎసిఎస్ అధ్యక్షులు కర్రీ శ్రీనివాసరావు, సుబ్బారావు, రాంబాబు, నాయకులు వెంకట్రావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఆన్‌లైన్‌ను రద్దు చేయాలి




ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని కలెక్టర్ ఆఫీస్ ముందు దళితహక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు పేముల యోహాన్ అధ్యక్షతన జరిగిన ధర్నాలో డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులుచప్పిడి రవిశంకర్ మాట్లాడారు. ఒంగోలు మండలంలోని చెరువు కొమ్ము పాలెం గ్రామ ఎస్సీ మాదిగ కులానికి చెందిన బలబద్రం ఏసేపు, తాటి పర్తి పేరయ్యలకు అప్పటి ప్రభుత్వం 1978 సంవత్సరంలో చెరువుకొమ్ముపాలెం గ్రామ కంఠం సంబంధించిన భూమిని ఇచ్చారు. ఆ భూమిని అప్పటి నుంచి వారు సాగు చేసుకుంటున్నారు. అయితే ఆ భూమిని పెద్దిరెడ్డి మంగమ్మ పెద్దిరెడ్డి రేఖ అను వారులు అన్యాక్రాంతంగా భూమిని స్వాధీనం చేసుకొని బి,అడంగల్ వారి పేరు మీద ఆన్ లైన్ చేయించుకున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం మీకోసంలో అధికారులకు వినతిని అందజేశారు. పేముల యోహాను, షేక్ జిలాని, ధన రాజు, సుబ్బారావు, చక్రవర్తి, బలబద్రం పెద్ద నరసయ్య, సుశీల,పే ముల యలమందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్

సూర్య ప్రతినిధి బాపట్ల

జిల్లాలో ఇసుక సరఫరాకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక విధానం లో భాగంగా ఐవిఆర్ఎస్ లో ప్రజాభిప్రాయ సేకరణ పై వచ్చిన ప్రతికూలతపై జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. కలెక్టర్ ఐవిఆర్ఎస్ లో ఇసుక మీ ఇంటి వద్దకు చేర్చడంలో ధరలో మీరు సంతృప్తికరంగా ఉన్నారా అనే విషయంపై వచ్చిన ప్రతికూలత పై ఆయన కమిటీ సభ్యులను ఆరా తీశారు. ఇసుకను ఇంటికి వద్దకు చేర్చటలో టన్నుకు ఎంత వసూలు చేస్తున్నారో సంబంధిత వివరాలను ఇసుక కొనుగోలు చేసిన వ్యక్తులతో



జిల్లా కలెక్టర్ నేరుగా ఫోన్ కాల్ ద్వారా వారి అభిప్రాయం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ వసూలు చేస్తున్నట్లు వారు జిల్లా కలెక్టర్ వివరించారు. ఇందుకు వారు అసంతృప్తిగా ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో గాజులలంక బీచ్ నుండి మాత్రమే ఇసుకను సరఫరా చేయడం జరుగుతుందని, ప్రస్తుతం అక్కడ లారీలు వెళ్ళటకు ఇబ్బందికర పరిస్థితులు ఉండటం వలన ఇతర ప్రాంతాల నుండి ఇసుకను సరఫరా చేయుటలో ధరలో మార్పు వచ్చిందని కమిటీ సభ్యులు కలెక్టర్ కు వివరించారు. గాజులలంక బీచ్ నుండి ఇసుక సరఫరాకు దారి మార్గంలో తేమ లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. గాజులలంక బీచ్ లో కేవలం 20 వేల టన్నులు మాత్రమే ఇసుక నిల్వ ఉందని, ఈ ఇసుక రాబోవు 2 నెలలకు మాత్రమే సరిపోతుందని అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఇసుక కొరతను అధిగమించుటకు ఇతర జిల్లాల నుండి ఇసుకను బాపట్లకు తరలించి నిల్వ చేయుటకు చర్యలు తీసుకోవాలని గనుల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంచార్జి జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, గనుల శాఖ ఏడి డి.రామచంద్ర, రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శిద్దా కుటుంబ సభ్యులకు ఆర్యవైశ్యుల సంఘం సన్మానం

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కుటుంబ సభ్యులను జిల్లా ఆర్యవైశ్యసంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఆర్యవైశ్య సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఆయన సతీమణి లక్ష్మీ పద్మావతి దంపతులను జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు



ఘనంగా సన్మానించారు. శిద్దా రాఘవరావు తనయుడు మాజీ టీడీడీ డైరెక్టర్ సుధీర్ కుమార్‌ను పూలమాల శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు బొగ్గరపు సుబ్బారావు, పల్లపోతు వెంకటేశ్వర్లు, జలదంకి కృష్ణ రావు, ముప్పల శ్రీనివాసరావు, మల్లి, జెమిని నాగేశ్వరరావు, అచ్యుత ప్రకాష్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను సద్వినియోగం చేసుకోండి

మార్టూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి ఎదగాలని కొలలపూడి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. సోమవారం రైతు సేవ కేంద్రం నందు ఉచితంగా రైతులకు మినుములు పంపిణీ చేశారు. అర్హత కలిగి, పాస్ పుస్తకం కలిగిన రైతులకు పంపిణీ చేశారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అర్హత కలిగిన రైతన్న బ్యాంక్ ఖాతాల్లో మరికొద్ది రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం నగదు జమ చేయనున్నట్లు మండల టి.డి.పి అధ్యక్షుడు తాటి నాగేశ్వరరావు అన్నారు. అగ్రిక ల్ అసిస్టెంట్ వెంగమాంబ, నీటి సంఘ అధ్యక్షుడు తెల్లప్రో లు సుబ్బారావు, మురళి, సాంబయ్య, వెంకటస్వామి తది తర రైతులు పాల్గొన్నారు.

## సబ్ జైలును తనిఖీ చేసిన సివిల్ జడ్జి ఇబ్రహీం షరీఫ్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని సబ్ జైల్‌ను ప్రకాశం జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ యస్.కె.ఇబ్రహీం షరీఫ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైల్లో ఉన్న ప్రతి ఒక్కరి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షణికా వేశంలో చేసిన తప్పిదాలే నేరాలు అవుతాయని, మార్పు రావటం కోసమే జైలులో ఉంచుతు న్నారని, జైలు జీవితమును అనుభవించిన తర్వాత మంచి పౌరులుగా మారాలన్నారు. కుటుంబంలోని ఒక వ్యక్తి జైలులో ఉండటం వలన వారి కుటుంబ సభ్యులు ఎంతో బాధపడ తారని, ఆ కుటుంబ సభ్యులను సమాజం చిన్న చూపుతో చూడబడుతుందని, జైల్లో ఉంచబడిన ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులను, వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బయటికి వెళ్లిన



తర్వాత ఇటువంటి చెడ్డ పనులు చేయవద్దని హితవు పలికారు. ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి మాత్రమే ప్రవర్తించాలన్నారు. ఖైదీలకు అందిస్తున్న ఆహార పదార్థాలను, సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జైల్ సూపరిండెంట్ యూ.లింగారెడ్డి, ప్యానల్ న్యాయవాది ఎన్.అహల్య, పారా లీగల్ వాలంటీర్ అద్దంకి మధుసూధనరావు, కోర్టు సిబ్బంది ,జైలు సిబ్బంది, ఖైదీలు పాల్గొన్నారు.



## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మానం

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఎంపీపీఎస్ మెయిన్ పాఠశాలలో సోమవారం బదిలీ అయిన ఉపాధ్యాయులు రాఘవ, పద్మావతిలను ఘనంగా సన్మానించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా పాఠశాలలో చేసిన సేవలకు గుర్తుగా వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి పాఠశాలహెచ్. యం రజని అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో మండల యం.ఈ.ఓ 1,2లు కాలేషా, వెంకటేశ్వర్లు ఎస్ఎంసీ ఛైర్మన్ సోపారావు, పాఠశాల స్థల దాత వెంకటేశ్వర్లు, విద్యా సేవకులు రామారావు, సామాజిక సేవకులు బి.హ నుమంతరావు, మోడల్ స్కూల్ చైర్మన్ రాంబాబు హెచ్‌డబ్ల్యూ పాఠశాల హెచ్ యం పూర్ణ చంద్రరావు, ఉపాధ్యాయులు లింగారావు చెన్నయ్య, అంకమ్మ, శైలజ, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొని వారి సేవలను కొనియాడారు.



## 'మీకోసం'లో మూడు అర్జీలు దాఖలు

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని సంతనూతలపాడు రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన మీకోసం కార్యక్రమానికి ప్రజల నుండి ఈ మేరకు రెండు అర్జీలు దాఖలు అయినట్లు సంతనూతలపాడు తహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డి తెలిపారు. సర్వే కొలతలు నిమిత్తం ఈ అర్జీలు వచ్చినట్లు ఆయన పేర్కొ న్నారు. కార్యక్రమంలో సంతనూతలపాడు ఎంపీడీవో డి.సురేష్ బాబు, ఎంఈఓ. వెంకటరెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వాసంతి, మండల హౌసింగ్ ఏఈ వి.కిరణ్ రాజు, ఐసిడిఎస్ సంతనూతలపాడు సూపర్వైజర్ సావిత్రి, వెలుగు సిసి రామాంజనేయులు, వ్యవసాయ శాఖ ఏఈవోలు కెవి సుబ్బారెడ్డి, ఎస్.వెంకట్రావు, ఆర్డబ్ల్యూఎస్ ప్రతినిధి మేళం సుబ్బారావు, సర్వేయర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా కరకట్ట రహదారిని అభివృద్ధి చేయాలి




రేపల్లె, మేజర్‌న్యూస్: పెనుమూడి నుండి కొల్లూరు వరకు కృష్ణా కరకట్ట రహదారి నిర్మాణంలో ఉన్నటువంటి అడ్డంకులను తొలగించి ప్రజా రవాణా కు పూర్తిస్థాయిలో అందుబాటు లోకి తీసుకురావాలని ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో రేపల్లె ఆర్డీవో కార్యాల యంలో సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్ హుస్సేన్ కు జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దోవా రమేష్ రాంజీ వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం దోవా మాట్లాడుతూ పెనుమూడి నుంచి తాడేపల్లి వారధి వరకు కృష్ణా నదీ కరకట్ట రహదారి నిర్మాణం జరిగి 15 సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ... పెనుమూడి నుండి కొల్లూరు వరకు ఇంకా పూర్తిస్థాయిలో రహదారి నిర్మాణం జరిగి యుం డలేదన్నారు. ప్రధానంగా పెనుమూడి వారధి వద్ద నుండి రావి అనంతరం మధ్యన కిలో మీటర్ దూరం మరియు పెద్దపులివర్రు నుండి దోనెపూడి వరకును, కొల్లూరు లాకు వద్ద నుండి కిలో మీటర్ దూరం వరకునూ రహదారి నిర్మాణంలో రైతుల నుండి కొన్ని అడ్డంకులు ఏర్పడడం వలన నేటివరకూ రహదారిని ప్రజా రవాణాకు వినియోగంలోనికి తీసుకురావడంలో సంబంధిత శాఖల అధికారులు దృష్టి సారించక పోవడం శోచనీయం అన్నారు. జైభీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పోతార్లంక శివ వెంకటేశ్వర రావు రేపల్లె మండలం కన్వీనర్ కర్రా బాబురావు మండే యాకోబు పాల్గొన్నారు.

## అరుదైన కళతో భారత్ శుభాకాంక్షలు

మూడు గ్రాముల చెస్ బోర్డు తయారు చేసిన చీరాల స్వర్ణకారుడు





చీరాల, మేజర్‌న్యూస్: ఫిడే మహిళలు చెస్ ప్రపంచ కప్ పోటీల్లో చరిత్ర సృష్టించిన 19 ఏళ్ల క్రీడాకారిణి దివ్య దేశముఖ్‌కు ఓ కళాకారుడు తనదైన శైలిలో శుభాకాంక్షలు తెలిపారు. చీరాలకు చెందిన స్వర్ణకారుడు నక్కా వెంకటేష్ తనకున్న అరుదైన కళతో వెండి, బంగారాన్ని ఉపయోగించి 3 గ్రాముల బరువు, 3.3 సెంటీ మీటర్లతో అతి సూక్ష్మమైన చెస్ బోర్డును తయారు చేశారు. ఇక బియ్యం గింజ సైజులో రాజు, రాణిలు అదేవిధంగా ఆవగింజ సైజ్‌లో భటులు, గుర్రాలు, ఏనుగులను తయారు చేసి దేశంపై తనకున్న అభిమానం చాటుకున్నాడు. అయితే ఈ చదరంగం కిట్టు అంతా కేవలం 2 రూపాయల కాయిన్ సైజ్‌లో ఉండటంతో ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. చెస్ ప్రపంచకప్ ఫైనల్‌లో కోనేరు హంపి, దివ్య దేశ్‌ముఖ్ ఇద్దరు భారతీయ మహిళలు తలపడడంతో ఇక ఛాంపియన్ కప్ ఇప్పటికే ఇండియా ఖాతాలో పడిపోయిందని..తాను తయారు చేసిన సూక్ష్మ చెస్ బోర్డును ఫైనల్ తలపడిన ఇరువురు క్రీడా కారులకు అంకితం చేస్తానని వెంకటేష్ అన్నారు. గతంలో కూడా జాతీయ పతకాలు, అమర వీరుల స్థూపాలు, ఆలయాలు, వరల్డ్ కప్ ఇలా అనేకం సూక్ష్మ కళారూపాలు తయారు చేశానని వెంకటేష్ తెలిపారు.

## న్యూట్రి కిచెన్ గార్డెన్ విత్తనాలు పంపిణీ

రేపల్లె, మేజర్‌న్యూస్: ఆహార పదా ర్థాలను చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ వారు మా అంగన్వాడి సెంటర్లలో ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందనిఅంగనవాడి సెక్టార్ సూపర్వైజర్ సునీత తెలిపారు. సోమవారం రేపల్లె మండలం లోని చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామ బాలల రక్షణ కమిటీ, బాలల పంచాయతీ అధ్యక్షతన చోడాయిపాలెం, బొబ్బర్లంక, పెనుమూడి, విశ్వేశ్వరం, పిరాట్లంక, తుమ్మల, కారుమూరు, నల్లూరిపాలెం అను బాలల స్నేహ గ్రామాలలో న్యూట్రి కిచెన్ గార్డెన్ విత్తనాలను ఆయా గ్రామ అంగన్వాడి వర్కర్లకు ఆ గ్రామ బాలల రక్షణ కమిటీ సభ్యులు అయినా అంగన్వాడి టీచర్లు స్కూల్ టీచర్లు సర్పంచులు చేతుల మీదుగా మొత్తం 14 రకాల విత్తనాలను



అందచేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ ఈ విత్తనాలు ఆ గ్రామం పరిధి లో ఉన్న అంగన్వాడీ సెంటర్లో ఖాళీ ప్రదేశంలో నాటి వాటిని పెంచి పిల్లలకు మంచి ఆహారం ఇవ్వాలని ఉద్దేశంతో ఈ న్యూట్రీ గార్డెన్ విత్తనా లను ఇవ్వటం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో ఆయా గ్రామ అంగనవాడి వర్కర్లు, గ్రామ పెద్దలు, బాలలు రక్షణ కమిటీ సభ్యులు చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ క్రాఫ్ ట్రస్ట్ కోఆర్డినేటర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాలలో నోట్ పుస్తకాల పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాల రావూరుపేట ఉర్దూ స్కూల్ నందు హ్యూద య వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పేర్ల రాజగోపాల్, షేక్ మహమ్మద్ జానీ,షేక్ మొహమ్మద్ అలీ, జోగి ఆదాం, కాకునుల్ల రమేష్ బాబు ఆర్థిక సహకారంతో ఉచిత వ్రాత పుస్తకాల పంపిణీ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం లో అసోసి యేషన్ సభ్యులు బుద్ధి శ్రీను, బొడ్డు శివయ్య, పెద్దిరెడ్డి సుధాకర్ రెడ్డి, వైకెవి సోమరాజు, పేరిశెట్ల బ్రహ్మ య్య, పాఠశాల ఉపాధ్యాయులు ఏ.వీరాచారి, సి హెచ్ రామారావు మొదలగువారు కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఆధైర్యపడొద్దు అండగా నేనున్నా..

- మాస్టర్ ప్లాన్ ప్రకారమే ట్రంక్ రోడ్డు విస్తరణ
- రోడ్డు విస్తరణకు వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరించాలి
- షాపులు కోల్పోయిన వ్యాపారస్తులకు ప్రత్యామ్నాయం చూపుతాం
- నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలి
- ట్రంక్ రోడ్డు వ్యాపారులతో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ట్రంక్ రోడ్డు విస్తరణకు సహకరించాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ వ్యాపారస్తులను కోరారు. మాస్టర్ ప్లాన్ ప్రకారమే ట్రంక్ రోడ్డును విస్తరిస్తున్నట్లు మరో మారు స్పష్టం చేశారు. నగర అభివృద్ధిలో వ్యాపారస్తులు కూడా భాగస్వాములు కావాలని సూచించారు. ది ట్రంక్ రోడ్డు షాప్ బిల్డింగ్ ఓనర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో దామచర్ల పాల్గొన్నారు. నగర అభివృద్ధి భవిష్యత్తుపై వ్యాపారస్తులకు దిశా నిర్దేశం చేశారు. రోడ్డు విస్తరణ జరిగినప్పుడే నగర అభివృద్ధి కొంత పుంతలు తొక్కుతోందన్నారు. వ్యాపారాలు కూడా సజావుగా జరుగుతాయని సూచించారు. మాస్టర్ ప్లాన్ ప్రకారమే ట్రంక్ రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టామని మరోసారి స్పష్టం చేశారు. అందుచేతనే ఆరు సార్లు అనేక దఫాలుగా వ్యాపారస్తులతో సమావేశాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోడ్డు విస్తరణలో ఏ ఒక్క వ్యాపారి నష్టపోకుండా ప్రత్యాహ్నాయం చూపెడతామని హామీ ఇచ్చారు. ఎవ్వరూ అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. రోడ్డు విస్తరణలో ప్రజలతో పాటు వ్యాపారులు కూడా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే దామచర్ల సూచించారు. ఈ సమావేశంలో మేయర్ గంగాడ సుజాత, డిప్యూటి మేయర్ వేమూరి బుజ్జి, పార్టీ నాయకలు మంత్రి శ్రీను, తాతా ప్రసాద్, ముఖ్య నేతలు, అసోసియేషన్ ప్రతినిధులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## పివిఆర్ మున్సిపల్ హైస్కూల్ శతాబ్ధి ఉత్సవాలు విజయవంతం కావాలి

### పూర్వ విద్యార్థుల ప్రయత్నం హర్షణీయం - ఉత్సవాలకు మంత్రి నారా లోకేష్ వచ్చేలా చూస్తాం

### బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పూర్వ విద్యార్థులు తలపెట్టిన పివిఆర్ మున్సిపల్ హైస్కూల్ శతాబ్ధి ఉత్సవాలు విజయవంతం కావాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఆకాంక్షించారు. నగరంలోని పివిఆర్ బాలికల స్కూల్లో పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన 100 ఏళ్ళ ఉత్సవ బ్రోచర్ ను దామచర్ల ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ పివిఆర్ మున్సిపల్ హైస్కూల్‌కి 100 ఏళ్ళు చరిత్ర ఉందన్నారు. ఎంతో మంది స్కూల్లో చదివిన విద్యార్థినీ, విద్యార్థులు నేడు అనేక ఉన్నత స్థాయిలో ఉండటం సుభ పరిణామం అన్నారు. స్కూల్‌లో చదివిన



జ్ఞాపకాలు గుర్తు తెచ్చుకుంటే ఎంతో మధురంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ శతాబ్ధి ఉత్సవాలకు నన్ను కూడా భాగస్వాములు చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ వేడుకలకు రాష్ట్ర విద్యాశాఖామంత్రి నారా లోకేష్ వచ్చేలా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. పూర్వ విద్యార్థి, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ ఈ స్కూల్లో 6వ తరగతి నుంచి 10 వరకు చదివినట్లు తెలిపారు. వందేళ్ల చరిత్ర కలిగిన స్కూల్ ఉత్సవాలను పూర్వ విద్యార్థులు ఎంతో ఘనంగా నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, కార్పొరేటర్లు, నేతలు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.




## పువ్వాడి రాధాకృష్ణ 12వ వర్ధంతి

### పార్టీ కోసమే జీవించి, శ్వాసించిన నాయకుడు

### సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలు

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పామూరు మండలానికి చెరగని ముద్ర వేసిన నాయకుల్లో ప్రముఖుడు దివంగత టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పువ్వాడి రాధాకృష్ణ 12వ వర్ధంతిని పట్టణంలోని టిడిపి టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వందలాది మంది టిడిపి కార్యకర్తలు, అభిమానులు ఆయన స్మృతికి నివాళులు అర్పించడానికి టిడిపి పట్టణ కార్యాలయం వద్దకు పోటెత్తారు. వర్ధంతి సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో కార్యకర్తలు, స్థానిక నాయకులు కలిసి రాధాకృష్ణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్‌ల పంపిణీ చేసి సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ పట్ల అపారమైన నిబద్ధత కలిగిన నేత రాధాకృష్ణ పార్టీ కోసం ఆయన చూపిన తపన సజీవ సంఘర్షణలు నేటికీ కార్యకర్తలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), సయ్యద్ అమీర్ బాబు, గుంటుపల్లి శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఉప్పలపాటి హరిబాబు, షేక్ హాజీ గౌస్, దయండే శివశంకర్, మన్నం రమణయ్య, దేవరపు మల్యాద్రి చౌదరి, వేమూరి నవీన్, షేక్ ఖాజా రంతుల్లా, మెంటా నరసింహారావు, మోబినా మౌలాలి, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ హాస్టళ్లలో అడ్మిషన్లు పెంచాలి

### మంత్రి స్వామి కలసిన జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఎస్.నిర్మలజ్యోతి

టంగుటూరు, మేజర్‌న్యూస్ : జిల్లాలోని బీసీ సంక్షేమ హాస్టల్లో అడ్మిషన్లు పెంచాలని మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి సూచించారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎస్.నిర్మలజ్యోతి సోమవారం నాడు తూర్పునాయుడుపాలెంలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి డా. స్వామిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంక్షేమం, హాస్టళ్లలో ప్రవేశాల పెంపు తదితర అంశాలపై మంత్రి ఆమెతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. జిల్లాలోని బీసీ హాస్టల్లలో విద్యార్థుల సంఖ్యను పెంచాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై దృష్టి పెట్టాలని మంత్రి డా.స్వామి ఆమెకు సూచించారు.



## పేదల ఆరోగ్యానికి ఆర్ధిక భరోసా

### 29 మందికి రూ 18,62,000లు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు

### లబ్ధిదారులకు నగదు చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. వివిధ ఆరోగ్య సమస్యల రిత్యా చికిత్స అనంతరం 29 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నగదు చెక్కులు మంజూరు అయ్యాయి. సోమవారం ఒంగోలులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు రూ 18,62,000 విలువైన నగదు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు అనేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.



## పోలేరమ్మకు కడియాల లలిత్‌సాగర్ ప్రత్యేక పూజలు

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని దోనకాయలపాడు గ్రామంలో పోలేరమ్మ కొలుపులను పురస్కరించుకుని గ్రామ టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు దర్శి నియోజక వర్గ టిడిపి నాయకులు, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు మేడగం వెంకటేశ్వర రెడ్డి, యూత్ రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, మాజీ అధ్యక్షుడు ఓబులురెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, క్లస్టర్ ఇన్చార్జి రాచకొండ వెంకట రావు, నల్లపాటి సత్యం, బొడ్డు హనుమారెడ్డి, రామకృష్ణ, మానం గోవిందయ్య, మోటమర్రి ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కంచి కామాక్షి అమ్మవారి ప్రత్యేక పూజలు





భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో శ్రావణమాసం నాలుగవ రోజు శ్రీమాన్ తూనుగుంట్ల చిత్త రంజన్ వెంకట సుబ్బారావు గుప్తా-ఝాన్సీ రాణి దంపతుల గృహంలోశుక్రవారం ఉత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బుర్లె అరుణ కుమారి ఆధ్వర్యంలో కంచి కామాక్షి అమ్మవారి అర్చన మరియు మూకపంచ శతిలోని పాదారవింద పారాయణ నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమారి మాట్లాడుతూ అమ్మవారి పాదాలకు నమస్కరించిన వారికి లక్ష్మీ కటాక్షము సరస్వతీ కటాక్షం లభిస్తుందని తెలియజేశారు అమ్మ యొక్క అనురాగం చేత ఆమెయే' కామకోటి 'కామం అంటే కోరిక,కోటి అంటే హద్దు. ఆమెను కోరిన వారికి ఇవ్వనిది ఏదీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాటూరు స్వరూప రాణి ,తూనుగుంట్ల కన్యాకుమారి, మాటూరు గృహలక్ష్మి,మద్దుల నళిని తూనుగుంట్ల శ్రీవాణి,ఆత్మూరి లక్ష్మీ సునీత,మానేపల్లి శైలజ కుమారి, కమిటీ సభ్యులు,మరియు భక్తులు పాల్గొన్నారు.



## ఘనంగా ధనజ్యోతి పదవీ విరమణ సన్మానం

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొత్తపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నా ఎండ్లూరి ధనజ్యోతి పదవీ విరమణ సన్మాన కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉద్యోగంలో చేరిన తర్వాత పదవీ విరమణ సహజమని, విధులలో ఉన్నప్పుడు ఆ వృత్తికి ఎంత న్యాయం చేశామని ఆలోచించాలన్నారు. పదవి విరమణ చేసిన ఎండ్లూరి ధనజ్యోతి మాట్లాడుతూ 398 రూపాయల జీతంకు చేరానని అందరూ ఎగతాళి చేశారని అయినా వెనక్కు తగ్గకుండా ఉపాధ్యాయ వృత్తి అంటే ఇష్టమని అందుకే చేరడం జరిగిందన్నారు. ఉద్యోగం చేరినప్పటి నుండి నేటి వరకు ఒకే దృక్పథంతో పనిచేసే అన్నారు. 36 సంవత్సరాల సర్వీస్‌లో పొందూరు, చేవూరు, జమ్మలపాలెం, కొత్తపట్నం వివిధ జిల్లా పరిషత్ పాఠశాలలు పనిచేయడం జరిగిందన్నారు. నిబద్ధతతో పనిచేసినప్పుడే మంచి గుర్తింపు వస్తుందని ఆమె అన్నారు. అనంతరం వారి దంపతులను ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఘనంగా శాలువాలతో సన్మాని సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ హరిబాబు, స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ సాయి కిషోర్, విశ్రాంత ఉపాధ్యాయుడు చిరంజీవి, ఉపాధ్యాయులు, బంధువులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాలనీలో కనీస వసతులు కల్పించాలి



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణంలో పియంఏవై యన్టిఆర్ నగర్ నివాసులకు కనీస వసతులు కల్పించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వెంకట మురళికి కాలనీ వాసులు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు కాలనీలో 3009 మంది ఇళ్ళ స్థలాలు పొందారన్నారు. అయితే కాలనీలో 1159 ఇళ్ళు నిర్మాణం పూర్తి అయ్యి నివాసం ఉంటున్నారు. మరో 975 ఇళ్ళు నిర్మాణంలో ఉన్నవని చెప్పారు. అయితే నివా సానికి అవసరమైన కనీస సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆరోపి ంచారు. ముఖ్యంగా శాశ్వత సిమెంట్ రోడ్లు నిర్మాణం చేయకపోవడంతో వర్షం పడిన ప్రతిసారి నీళ్లు నిలిచి పోతున్నాయని ఆరోపి ంచారు.ప్రతి ఇంటికి ఉచిత మంచినీటి కనెక్షన్ ఇవ్వాలని, వీధి దీపాలు నిరంతరం వెలిగే విధంగా ఎప్పటికప్పుడు పాడైన బల్బుల స్థానంలో నూతన బల్బులు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య కార్మికులకు డ్యూటీలు వేసి, ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచాలని, దోమలుని అదుపు చేయడానికి ఫాగింగ్ వాహనం తిరిగేలాగా ఆదేశాలివ్వాలని వారు కోరారు. నూతనంగా ఏర్పడిన కాలనీలో నూతన ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రము, అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను వారు కోరారు. ఈ కార్యక్రమంలో దానమ్మ, రవికుమార్, మణిలాల్, నాంచరమ్మా తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయాలి




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మారెళ్ళ గ్రామపంచాయతీ నందు నేషనల్ లెవెల్ మోనిటరింగ్ టీమ్ కేంద్ర ప్రభుత్వం నిధులతో కొనసాగుతున్న పథకాల కార్యక్రమాలను, అమలును పరిశీలించారు. ముందుగా గ్రామ సచివాలయం వద్ద గ్రామ సభ నిర్వహించి మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలతో మాట్లాడి పథకం అమలు గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ వేతనాలు మే నెల 15 తేదీ నుండి రాలేదని, జాబ్ కార్డుకు 150 పని దినాలు కావాలని కోరారు. వ్యవసాయానికి ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయాలని కోరడమైనది. గ్రామంలో పోస్ట్ ఆఫీస్ నందు వేతనాలు సక్రమంగా అందేలా చూడాలని కోరారు. గ్రామంలో చేపట్టిన రైతు వారి గుంట పనులు, కాటిల్ షెడ్, పశువుల నీటి తొట్టి, వాటర్ హార్వెస్టింగ్ పాండ్ పనులను, పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ద్వారా చేపట్టిన ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన నూజిల్లపల్లి నుండి పూరిమెట్ల వరకు ఏర్పాటు చేసిన రోడ్లను కేంద్ర బృందం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎల్.యం కేంద్ర బృంద సభ్యులు ప్రభాత్ శర్మ, నందలాల్ గుర్జార్ వెలుగు ఎ.పి.డి లక్ష్మీరెడ్డి, ఎన్.ఆర్.ఈ. జి.ఎస్ ఎ.పి.డి బసవ సుబ్బారావు, ఎంపీడీఓ శ్రీదేవి, గ్రామపంచాయతీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఎంపిటిసి సభ్యులు సుబ్బారావు, పంచాయతీ రాజ్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎ.పి.ఓ వెంకట్రావు, ఈసీ శివరామకృష్ణ, వెలుగు సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది, గ్రామ పెద్దలు, మాజీ ఎంపిటిసి రాఘవరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు హజరత్తయ్యపై విచారణ కమిటీ నియామకం

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: వ్యాయామ ఉపాధ్యాయుడు హజరత్తయ్య పై వచ్చిన ఫిర్యాదు విచారణకు జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్ సోమవారం త్రిసభ్య కమిటీని నియమించారు. ఒంగోలు ఉప విద్యాశాఖ అధికారి ఏ.చంద్రమౌళీశ్వరరావు, జిల్లా సర్వ శిక్ష అభియాన్ అధికారి పద్మావతి, సింగరాయకొండ మండల విద్యాశాఖ అధికారి కత్తి శీను ముగ్గురు అధికారులను కమిటీ సభ్యులుగా నియమించారు. మండలంలోని ఊళ్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న హజరత్తయ్యపై అక్రమంగా ప్రమోషన్ పొందారని బిసి హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పొట్టికలపూడి జయరాం ఈనెల 16న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఫిర్యాదు చేశారు. ఈ విషయమై వెంటనే విచారణ జరపాలని జిల్లా విద్యాశాఖ అధికారిని జిల్లా కలెక్టర్ ఆనాడే ఆదేశించారు. అయితే జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఈ విషయంలో మీనమేషాలు లెక్కించారు. దీంతో జయరాం మళ్లీ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విచారణ విషయంపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేయడంతో జిల్లా విద్యాశాఖ అధికారి త్రిసభ్య కమిటీని నియమించారు.



## పోలేరమ్మకు ప్రత్యేక పూజలు చేసిన బూచేపల్లి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోనీ దోసకాయలపాడు గ్రామంలో పోలేరమ్మ కొలుపులు సందర్భముగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ సర్పంచ్ కోట శివలక్ష్మి వెంకటరామిరెడ్డి స్వాగతం పలికి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. పోశం మధు సూధన్ రెడ్డి, ఐవి సుబ్బారెడ్డి, పులి ప్రసాద్ రెడ్డి, జీ.మోషే పాల్గొన్నారు.





## మానవాళి జీవనానికి మొక్కలు ఎంతో అవసరం

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: మానవాళి జీవనానికి మొక్కలు ఎంతో అవసరమని నారాయణ విద్యాసంస్థల ప్రిన్సిపాల్ నిరుపమా పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక కొత్తపేటలో నారాయణ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కల యొక్క విశిష్టతను తెలియజేశారు. చెట్లే ప్రగతికి మెట్లు అన్నారు. నానాటికి పెరిగిపోతున్న కాలుష్య కోరల నుండి బయటపడేందుకు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని సూచించారు. ప్రిన్సిపాల్ నిరుపమా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ఒక్క మొక్కను నాటి వాటిని పరిరక్షించే బాధ్యతను చేపట్టాలని సూచించారు. మొక్కల నుండి మనుషులకు స్వచ్ఛమైన ప్రాణవాయువు అందుతుందని అలాంటి మొక్కలని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు. అనంతరం కోతపేట స్కూల్ దగ్గర నుంచి గడియార స్తంభం వనమహోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## డెంగ్యూతో అప్రమత్తంగా ఉండాలి

తాళ్లూరు, మేజర్‌న్యూస్: ప్రజలు డెంగ్యూతో అప్రమత్తంగా ఉండాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని తూర్పు గంగవరం గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సీహెచ్ శ్రీకాంత్ రెడ్డి కోరారు. తూర్పు గంగవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గంగవరం జిల్లా హైస్కూల్లో డెంగ్యూ వ్యాధిపై, దోమలతో కలిగే వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం డెంగ్యూ వ్యాధి నివారణ ప్రతిజ్ఞ చేయించారు. వైద్యాధికారి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ డెంగ్యూ కలిగించే ఏడీస్ దోమ మంచి నీటిలో పెరుగుతుందని, వ్యాప్తిం చెందకుండా వారానికి ఒక్కసారి నీటి పాత్రలను శుభ్రం చేసుకోవాలన్నారు. వేడి ఆహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు కన్నయ్య, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన నేపథ్యంలో జన సమీకరణకు సన్నాహం

బాపట్ల, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ బాపట్ల జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొండముది బంగారు బాబు అధ్యక్షతన ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొక్కిలిగడ్డ శ్రీనివాసరాజు మాట్లాడుతూ ఆగస్టు 6న రాష్ట్ర నూతన అధ్యక్షులు పివిఎన్ మాధవ్ బాపట్ల జిల్లా పర్యటన సందర్భంగా జనసమీకరణలో బాగంగా ఓబీసీ మోర్చా బుధవారం ఉదయం అద్దంకి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జిల్లా పర్యటనను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పర్యటన లో అన్నీ మండలాలలో సమావేశాలు నిర్వహించి, పార్టీ నుండే కాక వివిధ సంఘాల పెద్దలను, పార్టీ పట్ల ఆకర్షితులను కలసి వారిని సైతం పార్టీ లోనికి ప్రవేశింప ప్రయత్నం చేస్తామన్నారు.జిల్లా అధ్యక్షులు కొండముది బంగారు బాబు మాట్లాడుతూ 6వ తారీఖున జరిగే రాష్ట్ర అధ్యక్షుల వారి జిల్లా పర్యటన ను విజయవంతం చేయడంలో ఓబీసి మోర్చా ముందు ఉండాలన్నారు. దేశ ప్రధాని, రాష్ట్ర అధ్యక్షులు, బాపట్ల జిల్లా అధ్యక్షులు బిసి సామాజిక వర్గాలనుండి ఉండటంతో బిజెపిలో బిసి లకు అత్యంత గౌరవం దక్కుతుందని అది సామాన్య ప్రజలకు తెలియడానికి ఈ ఓబీసీ మోర్చా పర్యటన దోహద పడాలని ఆదేశించారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు కొట్రా వెంకట రామకృష్ణ, కాకర్ల వెంకటేశ్వరరావు, జి వి ఎల్ మోహన్ గౌడ్, మోపిదేవి శ్రీనివాస రావు,కొక్కిలిగడ్డ చంద్రశేఖర్, విశ్వనాథపల్లి వెంకటేశ్వరరావు,కే.ఫణికుమార్, తురక గోపి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com





## పిడిసిసి చైర్మన్‌ను కలసిన దోర్నాల సొసైటీ చైర్మన్ బట్టు సుధాకర్‌రెడ్డి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పిడిసిసి చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్యను దోర్నాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి చైర్మన్ బట్టు సుధాకర్ రెడ్డి కలిశారు. రైతులకు పిఏసిఎస్ నుండి రుణాలను కల్పించి మా పశ్చిమ ప్రాంత వెనుకబడిన ప్రాంతం రైతులకి ఎక్కువ రుణాలను కల్పించాలని బట్టు సుధాకర్ రెడ్డి కోరారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షుడు కడిమేట్ల శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు అరోగ్య పరీక్షలు

కర్లపాలెం, మేజర్ న్యూస్.క్రమం తప్పకుండా 68 శిబిరాలను నిర్వహించిన సత్యసాయి సేవా సంస్థల సేవలు అభినందనీయమని ప్రధానోపాధ్యాయులు సుభాషిణి అన్నారు.శ్రీసత్యసాయి సేవాసమితి సేవా సంస్థలు ఆధ్వర్యంలో పెదగొల్లపాలెం,జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల , మండల ప్రాథమిక పాఠశాల లలోని విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.98 మంది విద్యార్థులకు జెనరల్ వైద్య పరీక్ష లు నిర్వహించి అవసరమైనవారికి మందులు, విటమిన్ టాబ్లెట్స్ ఉచితముగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామాసేవా ఇంచార్జి తుమ్మల శ్రీనివాసరావు , కర్లపాలెం మందిరం ఇంచార్జి ఎంవి శివరామరాజు,కర్లపాలెం సమితి, గుడిపూడి భజన మండలి, సేవాదల్ సభ్యులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి బియ్యం పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రతి సోమవారం లో భాగంగా, కర్లపాలెం లైబ్రరీ వెనక ఉన్న ఒక వృద్ధురాలికి, 10 కేజీల బియ్యం, ఫౌండేషన్ అధ్యక్షుడు శివాజీ రాజు, ,తూనుగుంట్ల రామ్మోహను రావు లు అందజేశారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడుతూ మా వంతు సహాయంగా బియ్యం నిత్యవసర సరుకులు ,దుప్పట్లు, అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత, అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూనం కృష్ణ, డాక్టర్ హనుమంతరావు నాయుడు, చాపల సుబ్రహ్మణ్యం గారు, మంతెన రామరాజు వరంగల్, మంతెన సతీష్ కుమార్ పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనాలు నడపరాదు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి టు కంభం రోడ్డులో వేములపాడు వద్ద ఈ చలానా నిర్వహించిన హనుమంతునిపాడు ఎస్సై కె మాధవ రావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరికి డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి పరిమితికి మించి ఆటోలలో ప్రయాణించడం వలన ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని తెలియజేశారు డ్రైవర్లు ప్రయాణికులు సమన్వయం పాటించి ప్రాణాలను కాపాడుకోవాలని అన్నారు ఆటో డ్రైవర్లు నియమాలు పాటించక పోతే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు వ్యవసాయ కూలీలు ఎక్కువమంది ఆటోలలో వెళ్లి ప్రమాదం బారన పడిన సంఘటనను గుర్తు చేశారు అనంతరం ఈ చలానా నిర్వహించారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కష్టపడే ప్రతి కార్యకర్తకి అండగా ఉంటా: ఎమ్మెల్యే బూచేపల్లి




తాళ్లూరు, మేజర్‌న్యూస్: కష్టకాలంలో అండగా ఉన్న వారికి పార్టీ ఎప్పటికి అండగా ఉంటుందని ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు భవిష్యత్లో న్యాయం చేస్తామని అన్నారు. తాళ్లూరు మండలం పార్టీకి మంచి పట్టు ఉన్న మండలంలో ఎన్నికల సమయంలో ఎన్ని ఇబ్బందులు ఉన్నా అందరూ ఒక్క తాటిపై వచ్చి పార్టీ కోసం పనిచేసి మంచి మెజార్టీ సాధిస్తారని కితాబు ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ 2014, 24లో కూటమిగా ఏర్పడి అలవి కాని హామీ ఇచ్చి కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిందని అన్నారు. నేడు సంవత్సరం దాటినా సరే ఇచ్చిన హామీలు అమలు చెయ్యలేని దుస్థితిలో కూటమి ప్రభుత్వం ఉందని ఆమె అన్నారు. అనం తరం బాబు ష్యూరిటి మోసం గ్యారంటీ స్కాన్నర్ను ఆవిష్కరించారు. మండల పార్టీ అధ్యక్షుడు టీవీ సుబ్బా రెడ్డి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూధన రెడ్డి, ఐవీ సుబ్బా రెడ్డి, జిల్లా కోప్షన్ మెంబర్ ఆదామ్ షరీఫ్ (బుజ్జి), మాజీ ఎంపీపీలు గోళ్లపాటి మోషే, మాజీ జెడ్పీటీసీ వెంకటేశ్వర రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు పులి ప్రసాద్ రెడ్డి, పులి కృష్ణా రెడ్డి, ఆలోకం హరి బాబు, జిల్లా సర్పంచిల సంఘం ఉపాధ్యక్షుడు మారం ఇంద్రసేనా రెడ్డి, రైతు విభాగం అధ్యక్షులు గువ్వల శ్రీనివాసరెడ్డి. పులి రమణారెడ్డి, సంగు కొండారెడ్డి, కొరపాటి విష్ణు, కుమ్మిత నాగిరెడ్డి, బాపిరెడ్డి నాగిరెడ్డి, గుజ్జుల వెంకటేశ్వర్లు ( గోల్డ్) వంశీ లాల్ రెడ్డి, గుజ్జుల యోగి రెడ్డి, మాజీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావు, వై.మధు, గోపు శ్రీనివాసరెడ్డి, పూనూరు దేవదానం, షేక్ ఖాసిం వలి, ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ బచ్చా తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు అందజేసిన కలెక్టర్






సూర్య ప్రతినిధి బాపట్ల

ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేయాలని సంపూర్ణ ఆరోగ్యం తోనే చక్కగా జీవించవచ్చని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖలోని భాగమైన జిల్లా క్షయ వ్యాధి నివారణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా లోని క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పదార్థాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఒక్కొక్క కిట్స్ బాక్స్ లో కిలో కందిపప్పు కిలో రాగి పిండి కిలో గోధుమపిండి కిలో వంట నూనె 30 గుడ్లు కిలో తెల్లసెనగలు కిలో వేరుశనగపప్పు అరకేజీ మినపప్పు 1/2 కేజీ పెసరపప్పు అరకేజీ బెల్లం, గ్రా. 100 ప్రోటీన్ పౌడర్ తో కూడిన 11 రకాల పౌష్టికాహార పదార్థాలతో కూడిన కిట్లు కలెక్టర్ క్షయ వ్యాధిగ్రస్తులకు అందజేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 1056 మంది టీబీ వ్యాధిగ్రస్తులు చికిత్స పొందుతున్నారని వారందరికీ కలెక్టర్ రిలీఫ్ ఫండ్ నుంచి రెండు నెలలకి సరిపోయే పౌష్టికాహార కిట్లు నెలకి ఒకటి చొప్పున అందించనున్నట్లు చెప్పారు. పౌష్టికాహారంతో పాటు క్రమం తప్పకుండా మందులు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. జిల్లాలోని అధికారులు, వైద్య అధికారులు, ఎన్జీవోలు, మహిళా సంఘాలు నిక్షయమిత్రాలుగా చేరి టిబి వ్యాధిగ్రస్తులను నెలకు రూ. 700లు ఆరు నెలలకు రూ. 4200లు విలువగల పౌష్టికాహార కిట్లు అందజేసి దత్తత తీసుకోవాలని సూచించారు. నిక్షయ మిత్ర కి సంబంధించిన బ్యాంకు ఎకౌంటు యొక్క వివరములు Account Name: DLATO BAPATLA, Account No.00371101000133, Branch Address: Near Bavannarayana Temple, BapatlaIFSC CODE:UBIN 0800376 ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా డిఎంహెచ్వో ఎస్ విజయమ్మ మాట్లాడుతూ జిల్లా లోని 1056 క్షయ వ్యాధిగ్రస్తులకు రెండు నెలలకు సరిపడే 11 రకాల పౌష్టిక ఆహార కిట్స్ ని ఏర్పాటు చేయడంలో చొరవ చూపిన జిల్లా కలెక్టర్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బాపట్ల జిల్లా ప్రభుత్వ అధికారులు, డిస్టిక్ లెప్రసీ టిబి, ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ షేక్ మొహమ్మద్ సాదిక్, జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం సిబ్బంది, బాపట్ల ట్యూబర్క్లోసిస్ సిబ్బంది పాల్గొన్నారు.








# గంజాయి సంబంధిత నేరాలపై ఉక్కుపాదం మోపాలి : ఎస్పీ తుషార్ డూడి

సూర్య ప్రతినిధి బాపట్ల

గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపాలని, వాటిని రవాణా చేసే వారి నుండి వినియోగించే వారి వరకు ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి నియంత్రించాలని సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి కోసం డ్రోన్ లను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. సోమవారం స్థానిక ఎస్పి క్యాంప్ కార్యాలయంలోని సమావేశ హాలులో జిల్లాలోని సీఐ ఆ పై స్థాయి అధికారులతో అర్ధ వార్షిక నేర సమీక్ష సమావేశం ను జిల్లా ఎస్పీ నిర్వహించి, గత ఆరు నెలల్లో నమోదైన కేసులు, పోలీసులు సాధించిన పురోగతి, సాధించవలసిన లక్ష్యాల గురించి పోలీస్ అధికారులకు దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను మరింతగా తగ్గించాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాలన్నారు. రాత్రి సమయాలలో గస్తీ వ్యవస్థను మరింత పటిష్ట పరిచి నేరల నియంత్రణ చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యపానం చేసే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్క అధికారి డ్రోన్లను ఉపయోగిస్తూ అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవా లన్నారు. ఎన్.సి.ఆర్.బి పోర్టల్ కి కావాల్సిన ఖచ్చితమైన సమాచారాలైన సిసిటిఎన్ఎస్ ఈ- సాక్షి, ఈ- సమన్స్ వంటివి ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. ఖైదీలను కూడా అవకాశం ఉన్నంతవరకు కోర్టులో వర్చువల్ విధానంలో హాజరుపరచడం వలన సమయము, శ్రమ తగ్గుతుందని తెలిపారు. అధికారులు మరింత కష్టపడి ప్రజలకు మెరుగైన సేవలందించినప్పుడే యూనిఫామ్ యొక్క విలువ పెరుగుతుందన్నారు. మొదటి త్రైమాసికంలో లోక్ అదాలత్ లో ఏకువ కేసులను పరిష్కారం చేసిన అద్దంకి సీఐ సుబ్బరాజు, రెండవ త్రైమాసికంలో లోక్ అదాలత్ లో ఏకువ కేసులను పరిష్కారం చేసిన బాపట్ల పట్టణ ఇన్స్పెక్టర్ ఆర్.రాంబాబు ను, దొంగతనాల కేసుల్లో ప్రాపర్టీ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రేపల్లె పట్టణ ఇన్స్పెక్టర్ ఏ మల్లికార్జున రావు, మార్టూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శేషగిరిరావు, చీరాల వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్ సుబ్బారావు, వేమూరు సీఐ పి ఆంజనేయులు, రేపల్లె రూరల్ సీఐ ఆర్ సురేష్ బాబు లకు ప్రశంస పత్రాలు అందజేశారు. గత ఆరు నెలల్లో కోర్టు కానిస్టేబుల్ గా ఉత్తమ ప్రతిభ కనబరిచి నేరస్థులకు శిక్షలు పడటానికి కృషిచేసిన మార్టూరు కానిస్టేబుల్ కిరణ్, బాపట్ల రూరల్ కానిస్టేబుల్ శివయ్య, చిన్న గంజాం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు, రేపల్లె పట్టణ కానిస్టేబుల్ కరీముల్ల, బల్లికురవ కానిస్టేబుల్ నాగార్జున లను జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంస పత్రాలు అందించారు.